

# నంది

మా కలం - సామాన్యుడి బలం

జాతీయ తెలుగు దిన పత్రిక


GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 28 | బుధవారం 28 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


## సొంతూరిలో పేర్ని నానిపై కేసు నమోదు



2లో

సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌పై అనుచిత వ్యాఖ్యల ఫలితం

మచిలీపట్నంలో ఫిర్యాదు చేసిన తెలుగుదేశం పార్టీ నేతలు

వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

# నేటినుంచే మేడారం జాతర



మొదలైన జాతర సందడి

పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం

భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం

2లో



రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్మాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు..మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు.

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు



2లో

యువతకు పార్టీలో సముచిత స్థానం

అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం

పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్

# టీడీపీ వర్క్‌షాప్..



## కార్యకర్తల మధ్యలో కూర్చున్న చంద్రబాబు

నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినా, తెలుగుదేశం పార్టీలో మాత్రం తాను ఒక సామాన్య కార్యకర్తనే అని పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. అధికారిక హోదాలు, ప్రోటోకాల్ పక్కనపెట్టి, పార్టీ ఏర్పాటు చేసిన శిక్షణా శిబిరంలో ఆయన కార్యకర్తల మధ్యలో కూర్చుని నాయకులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో ఆయన నిరాడంబరత అందరినీ ఆశ్చర్యపరిచింది, స్ఫూర్తినింపింది.

టీడీపీ పార్లమెంట్ కమిటీల వర్క్‌షాప్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు

నాయకులతో కలిసి కూర్చుని శిక్షణ పొందిన అధినేత

కార్యకర్తే పార్టీకి అధినేత అని మరోసారి చాటిచెప్పిన వైనం 2లో

పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ పథకాలపై 1050 మందికి శిక్షణ

చంద్రబాబు నిరాడంబరత స్ఫూర్తిదాయకమన్న నేతలు, కార్యకర్తలు



## ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ 2లో

వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు



## నేడు తాడేపల్లికి వైఎస్ జగన్

వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు బెంగళూరు నుంచి తాడేపల్లికి రానున్నారు. నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం లక్ష్యంగా వారానికి ఒకరోజు నేతలు, కార్యకర్తలతో సమీక్ష నిర్వహించాలని ఇదివరకే నిర్ణయించిన వైఎస్ జగన్ గత బుధవారం ఏలూరు నియోజకవర్గ

ఈ రోజు ఉదయం 11.50 గంటలకు బెంగళూరు నుంచి గన్నవరం చేరుకోనున్న జగన్

రోడ్డు మార్గంలో 12.30 గంటలకు తాడేపల్లి నివాసానికి

రేపు నియోజకవర్గ నేతలతో సమీక్ష నిర్వహించనున్న జగన్

2లో

## కోట్ల రూపాయల యాడ్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్



2లో

పవన్ ను బ్రాండ్ అంబాసడర్ గా తీసుకోవాలనుకున్న టొబాకో కంపెనీ

రూ. 40 కోట్ల ఆఫర్ ఇచ్చిన కంపెనీ

ఆఫర్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అంటే... లక్షలాది మంది యువతకు మోటివేషన్, ఆదర్శప్రాయమైన వ్యక్తి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ ఉన్న

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా



ఫిబ్రవరి 11న పోలింగ్...

12 అవసరమైతే రీపోలింగ్

ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి

16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక

నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..

30 వరకు గడువు

31న నామినేషన్ల పరిశీలన...

ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ

వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని 2లో



తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

అతనే గుంపు మేస్త్రీ

రేవంత్‌కు గూఢచారి

కెసిఆర్ ఎన్ని ఇడ్లీ తిన్నాడన్నది చేరవేసే ఏజెంట్

మాజీ ఎంపి సంతోష్ రావుపై మండిపడ్డ కవిత

2లో

తాను చెప్పిన మొదటి దయ్యం సంతోష్ రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది అతనేనని కవిత ఘాటుగా విమర్శించారు. గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావుకు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన కామెంట్స్ చేశారు. సంతోష్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కేసీఆర్ దగ్గర ఉన్న మొదటి దెయ్యం సంతోష్ రావు' అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డికి ప్రధాన గూఢాచారి కూడా సంతోష్ రావేనని ఆరోపించారు. ఫాంహౌస్‌లో కేసీఆర్ ఫుల్ ఇడ్లీ తిన్నారా? సగం ఇడ్లీ తిన్నారా? అనే సమాచారాన్ని రేవంత్‌కు సంతోష్ చేరవేస్తాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు కవిత. బీఆర్ఎస్‌లో ఎందరో నేతలతో కన్నీళ్లు పెట్టించిన దుర్మార్గుడు సంతోష్ అని మండిపడ్డారు.



# ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం

భారత్–ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్–ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్–2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా–ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్–యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5–10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి.

అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷–జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

## తాను చెబుతున్న మొదటి దయ్యం అతనే

ప్రగతి భవన్ గేటు బయట గద్దర్‌ను నిలబెట్టింది, ఈటల బీఆర్ఎస్ సస్పెండ్‌కు కారణం సంతోష్ రావే అని కవిత ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్‌ను ఉద్యమకారులకు, పేద ప్రజలకు దూరం చేశారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి అనుకూలంగా కేటీఆర్, హరీశ్ రావులు ట్వీట్లు పెట్టడాన్ని బీఆర్ఎస్ క్యాడర్ గమనించుకోవాలని కవిత సూచించారు. బీఆర్ఎస్‌లో అన్ని దుర్మార్గాలకు కారణం సంతోష్ రావేనని ఆరోపించారు. ఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదని కవిత వ్యాఖ్యానించారు. గుంపు మేస్త్రీ రేవంత్ తన గూఢాచారిని ఫోన్ ట్యాపింగ్ కేసులో కాపాడుకుంటాడని.. సిట్ అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు.

## సిట్ విచారణకు హాజరైన సంతోష్ రావు

బీఆర్ఎస్ పార్టీ కీలక నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్‌రావు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో సిట్ అధికారులు ఆయనను విచారిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలంటూ సిట్ సోమవారం ఆయనకు నోటీసులు ఇచ్చింది. దాంతో ఇవాళ సంతోష్‌రావు సిట్ అధికారుల ఎదుట విచారణకు వచ్చారు. సోమవారం సిట్ నోటీసులు అందుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను రేపు సిట్ అధికారుల ఎదుట విచారణకు హాజరవుతానని, కేసు సంబంధించి వారు అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెబుతానని అన్నారు. కాగా ఇదే కేసులో గతంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను కూడా సిట్ విచారించింది. వారి వాంగ్మూలాలను నమోదు చేసింది.

## సొంతూరిలో పేర్ని నానిపై కేసు నమోదు

వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై ఆయన సొంతూరిలోనే పోలీసులు కేసు నమోదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లను లక్ష్యంగా చేసుకుని ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ నేతల ఫిర్యాదు మేరకు మచిలీపట్నంలోని ఇనగుదురుపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఇటీవల జరిగిన వైఎస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పేర్ని నాని... సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రమైన, అసభ్యకర వ్యాఖ్యలు చేశారని టీడీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదం వంటి సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ మతపరమైన మనోభావాలను దెబ్బతీసేలా, ఇరు వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వివాదం పెద్దదైంది. టీడీపీ నేతల ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని సెక్షన్లు 196(1), 353(2), 351(2), 352 కింద పేర్ని నానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి

టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఏబీఎన్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్‌అవుట్ అంటూ అవమానించారు. దీనిపై ఆయన ఫిర్యాదు చేశారు. తక్కళ్లపల్లి రవీందర్ రావుతోపాటు వెళ్లి మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నేతల్లో దేశపతి శ్రీనివాస్, మండలి డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎల్ రమణ, నవీన్‌రెడ్డి ఉన్నారు.

## మేడారం జాతర శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వెళ్లేవారికి, రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు అమ్మవార్ల దర్శనంతో కృపకు పాత్రులై, ఆధ్యాత్మిక శాంతిని పొందాలని సీఎం ఆకాంక్షించారు. దర్శనానంతరం ప్రతి ఒక్కరూ క్షేమంగా తమ తమ ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. మేడారం జాతరకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయని సీఎం తెలిపారు. యాత్రికులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని స్పష్టం చేశారు. జాతర ఏర్పాట్లపై ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత ప్రాధాన్యంగా ఉండాలని, ఎక్కడా లోటుపాట్లు లేకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

## కొండకర్ల ఆవకు మహర్దశ

### పరిరక్షణ ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం
### 29, 30 తేదీల్లో ఉత్సవాలు
### బోటింగ్, స్థానిక ఉత్పత్తులపై స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు



అచ్యుతాపురం, మునగపాక మండలాలకు విస్తరించి ఉన్న కొండకర్ల ఆవకు మహర్దశ పట్టనుంది. దీనిని ప్రాశస్త్యాన్ని గుర్తించి 'వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్టు–1972' కింద పరిరక్షణ ప్రాంతంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. తాజాగా అనకాపల్లి ఉత్సవ్‌లో భాగంగా రెండు రోజులపాటు ఇక్కడ పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్తరాంధ్రలో అతి పెద్ద మంచినీటి సరస్సుగా పేరుగాంచిన కొండకర్ల ఆవ.. 1,863 ఎకరాల విస్తీర్ణం, 14 కిలోమీటర్ల వైశాల్యం కలిగి వుంది. నీటి నిల్వ సామర్థ్యం 180.9 మిలియన్ ఘనపుటడుగులు. ఆవ ఆయకట్టు సుమారు రెండు వేల ఎకరాలు. శరదా నది నుంచి కృష్ణంరాజు కాలువ ద్వారా ఆవలోకి వర్షం నీరు చేరుతుంది. ఆవలో నిండితే కళింగ లాకుల ద్వారా దిగువకు పోతుంది. ఆవ పూర్తిగా నిండితే సుమారు 20 అడుగుల లోతున నీరు వుంటుంది. సుమారు 200 మత్స్యకార కుటుంబాలు ఆవలో చేపల వేట సాగిస్తూ జీవనోపాధి పొందుతున్నాయి. కాగా కొండకర్ల ఆవలో సుమారు వంద ఎకరాలు ఆక్రమణకు గురయాయి. కబ్జాదారులతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కొంతమందికి డి.పట్టాలు సైతం జారీ చేశారు. రాజకీయ పలుకుబడితో మరికొందరు డి.పట్టాలు పొందారు.

**పర్యాటకంగా అభివృద్ధి** కొండకర్ల ఆవను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం సుమారు రూ.40 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేసింది. సెజ్‌లో ఒక కర్మాగారం సీఎస్ఆర్ నిధులతో కొండకర్ల ఆవను అభివృద్ధి చేస్తామని ఎంఓయూ చేసుకున్నారు. నీరు–చెట్టు కార్యక్రమం కింద ఆవగట్లను వెడల్పు చేయడంతోపాటు ఫలసాయాన్నిచ్చే చెట్ల పెంపకం చేపట్టాలని నిర్ణయించి కొంతమేర పనులు కూడా జరిగాయి. ఆవలో పూడిక తీయించి చేపల పెంపకంతోపాటు బోటు షికారు ఏర్పాటు చేయాలని, పర్యాటకుల వసతి కోసం రిసార్టు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ సమయంలో వైసీపీ అధికారంలోకి రావడంతో ఇవి కార్యరూపం దాల్చలేదు. రిపేర్, రెనోవేషన్, రెస్టొరేషన్ (ఆర్ఆర్ఆర్) కార్యక్రమంలో భాగంగా ఆవను ఆధునీకరించడానికి అనకాపల్లి గత ఎంపీ సత్యవతి చొరవతో కేంద్ర ప్రభుత్వం 2021లో ముందుకొచ్చింది. కానీ జగన్ ప్రభుత్వం చొరవచూపకపోవటంతో అమలు కాలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పర్యాటక ప్రదేశాలను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఈ జాబితాలో కొండకర్ల ఆవ కూడా వున్నట్టు అధికార వర్గాల సమాచారం. ఇదిలావుండగా ఈ నెల 29, 30 తేదీల్లో నిర్వహించనున్న అనకాపల్లి ఉత్సవ్‌లో కొండకర్ల ఆవను కూడా చేర్చారు. రెండు రోజులపాటు ఇక్కడ బోటింగ్, జిల్లా సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక ఉత్పత్తులపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు.

## సింగరేణి బొగ్గు స్కామ్‌పై దర్యాప్తు జరిపించండి గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్ట నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గర్నవర్‌ను కోరాం' అని కేటీఆర్ తెలిపారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హౌజింగ్ ఎఇ

లంచం తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. నార్నూర్‌లోని ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడానికి ఏఈ శ్రీకాంత్ లబ్దిదారుల వద్ద నుంచి రూపాయలు 20,000 డిమాండ్ చేశాడు. దీంతో లబ్దిదారులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచన మేరకు పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితున్ని ఏసీబీ కరీంనగర్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

## నేటినుంచే మేడారం జాతర

ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గ్దదెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9–10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క–సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గ్దదెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

## టిడిపిలో కార్యకర్తలే అధినేతలు

టీడీపీలో కార్యకర్తలే అధినేతలుగా ఉంటారని, పార్టీలో యువతకు తగిన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతుల కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. అన్ని పదవుల్లో సామాజికన్యాయం చేయాల్సిన బాధ్యత పార్టీపై ఉందన్నారు. మహిళలను గౌరవించాలని, 33 శాతం పదవులు వారికి కేటాయించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏ కష్టం వచ్చినా ముందుండి సహాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్నవారికే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామని, 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంటరీ కమిటీల్లో చోటు కల్పించామని మంత్రి వెల్లడించారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని పేర్కొన్న లోకేష్.. సేనాధిపతి చంద్రబాబుకి తామందరం సైనికులమని చెప్పుకొచ్చారు. మడమ తిప్పటం, మాట మార్చటం తెలుగుదేశం రక్తంలోనే లేదన్నారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు తీసుకురావాలని, గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి చేరేలా సంస్కరణలు చేపట్టామని తెలిపారు. కింది స్థాయి నుంచి పైస్థాయి వరకు యువతకు ప్రాధాన్యత అవసరమని చెప్పుకొచ్చారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవుల్లో ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి లోకేశ్ వివరించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఉదయాన్నే ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న లోకేశ్.. పార్లమెంటరీ కమిటీ సభ్యులను స్వయంగా ఆహ్వానించారు. ప్రతి సభ్యుడితో దాదాపు రెండు గంటల పాటు ఓపికగా ఫొటోలు దిగారు. ఆ తర్వాత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్‌లు తదితర ప్రముఖ నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నం సచివాలయ కార్యక్రమాలను రద్దు చేసుకుని సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. పార్టీ లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, తాజా రాజకీయ పరిణామాలపై సీనియర్ నేతలు క్లాసులు నిర్వహించనున్నారు. సాయంత్రం వరకు పార్టీ సీనియర్ నేతలు పార్లమెంటరీ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ముగింపు సమావేశంలో కమిటీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

## మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభంఅవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## కోట్ల రూపాయల యాడ్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

ఆయన, తన నిర్ణయాల్లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటారు. తన ఆలోచనలకు, నమ్మే సిద్ధాంతాలకు అనుగుణంగానే తాజాగా ఆయన రూ.40 కోట్ల టొబాకో బ్రాండ్ యాడ్ ఆఫర్‌ను సింపుల్‌గా తిరస్కరించి అందరినీ మెప్పించారు.వివరాల్లోకి వెళితే, ఒక ప్రముఖ టొబాకో కంపెనీ పవన్ కల్యాణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా తీసుకోవాలని భావించి, ఆయనకు భారీ ఆఫర్ ఇచ్చింది. రూ.40 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడింది. కానీ పవన్ కల్యాణ్ ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా "నో" చెప్పేశారు. ఆయనకు టొబాకో, సిగరెట్ వంటి హానికర ఉత్పత్తుల యాడ్‌లు చేయడం అసలు ఇష్టం లేదు. ఎందుకంటే ఆయన యువత ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఎప్పుడూ స్పృహతో ఉంటారు. ఈ నిర్ణయం తర్వాత సోషల్ మీడియాలో "మా హీరో కోట్లు ఇచ్చినా తప్పు చేయడు" అనే కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆరోగ్యం, యోగా, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామి అవుతున్నారు.

## నేడు తాడేపల్లికి వైఎస్ జగన్



శ్రేణులతో సమావేశమయ్యారు. ఈ క్రమంలో రేపు బుధవారం కూడా నేతలు, కార్యకర్తలతో సమావేశం కానున్నారు. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం బెంగళూరు నుంచి విమానంలో బయలుదేరిన వైఎస్ జగన్ 11.50 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 12.50 గంటలకు తాడేపల్లిలోని నివాసానికి జగన్ చేరుకుంటారు. కాగా, ఈ రోజు సాయంత్రం ముఖ్య నేతలతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

నంది పత్రిక
బుధవారం 28 - 01 -2026

# ఉపాధి హామీ నిర్వీర్యానికి కేంద్రం కుట్ర

### 30న సామూహిక సత్యాగ్రహ దీక్షలు. నిరుపేదల ఆర్థిక భరోసాపై మోదీ ప్రభుత్వం దెబ్బ.. పాత చట్టం కోసం పోరాడుతాం: సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు




**నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . (నంది పత్రిక** ):దేశంలోని నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ధ్వజమెత్తారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశముజిల్లా అధ్యక్షుడు కె. రాధాకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ, గత యూపీఏ ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని 100 రోజుల పనిదినాలు, కనీస వేతనంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేశారు. ఈ పథకం వల్ల వెనుకబడిన వర్గాల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడి, పేద ప్రజలు బ్యాంకుల మెట్లు ఎక్కగలిగారని రిజర్వు బ్యాంకు సైతం ప్రశంసించిందన్నారు. అయితే, ఈ పథకం వల్ల తమకు నష్టం కలుగుతోందని భావిస్తున్న భూస్వామ్య, కార్పొరేట్ శక్తుల ఒత్తిడికి తలొగ్గి కేంద్ర ప్రభుత్వం పథకం పేరు మార్పు, నూతన చట్టాలను తీసుకువచ్చిందని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్. మాట్లాడుతూ కేంద్రం నిర్ణయం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయ్యే ప్రమాదం ఉందని, తక్షణమే నూతన చట్టాన్ని ఉపసంహరించుకుని పాత చట్టాన్నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 30న రాష్ట్రవ్యాప్త సామూహిక సత్యాగ్రహ దీక్షలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. అలాగే పది రోజుల పాటు వాడవాడలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఫిబ్రవరి 9న రాష్ట్రవ్యాప్తంగా ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్యాంగబద్ధంగా సాధించుకున్న పథకాన్ని నీరుకార్చడం అత్యంత దుర్మార్గమని, గతంలో కేంద్రమే 90 శాతం నిధులు భరించేదని, ఇప్పుడు 40 శాతం వాటా రాష్ట్రాలపై వేయడం పథకాన్ని అడ్డుకోవడమేనని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో నిధుల కోత విధించడం, పనిముట్లు సరఫరా చేయకపోవడం వంటి చర్యల ద్వారా పేదలను పథకానికి దూరం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీలు మౌనం వహించడం దారుణమన్నారు. వలసల నిరోధానికి దోహదపడే ఈ చట్టాన్ని కాపాడుకోవడానికి అన్ని పక్షాలను ఏకం చేసి పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్. సంజీవులు నారాయణ జి హరినాథ్. జిల్లా నాయకులు. రామ్మోహన్. నాగరాజు. లక్ష్మయ్య., సూర్య నారాయణ.వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లింగాపురం లో ఎంపీడీవో



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 27 :** బండి ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గాయత్రి మంగళవారం లింగాపురం గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. సచివాలయ సిబ్బందికి సంబంధించిన అటెండెన్సు పరిశీలించారు పెండింగ్లో ఉన్న వివిధ సర్వేలకు సంబంధించి సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు యు ఎఫ్ ఎస్ సర్వే ను తనిఖీ చేశారు. ఎన్ఆర్జిఎస్ పనులకు సంబంధించి శ్రామికులు ఎక్కువ శాతం లో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని టెక్నికల్ అసిస్టెంట్ ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి లింగాపురం గ్రామపంచాయతీ నందు షెడ్డు పని జరిగేటట్లు తగు చర్యలు తీసుకోవాలని గ్రామంలోని వేస్ట్ చెత్త అంతా షెడ్డుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శి సుబ్బారావు కు సూచించారు.

# ప్రజా సమస్యలపై నిరంతర దృష్టి

### నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ డయల్ యువర్ కమిషనర్‌కు 27 ఫిర్యాదులు





**కర్నూలు నంది పత్రిక......** నగర ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా అధికారులు నిరంతరం దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. మంగళవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో వివిధ కాలనీలకు సంబంధించిన రహదారులు, డ్రైనేజీ కాలువలు, వీధి దీపాలు, మరమ్మత్తులు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై 27 ఫిర్యాదులను స్వీకరించారు.వాకిటాకి ద్వారా సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి క్షేత్రస్థాయిలోని పరిస్థితులను తెలుసుకుని, సమస్యల పరిష్కార మార్గాలను పరిశీలిస్తామని పేర్కొన్నారు. సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించినట్లు కమిషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిసిపి అంజాద్ బాషా, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోహణ్ 2026 శ్రీ త్రివేణి పాఠశాల 38వ వార్షికోత్సవ వేడుకలు





**హైదరాబాద్ నంది పత్రిక.....** శ్రీ త్రివేణి పాఠశాల తన 38వ వార్షికోత్సవాన్ని "ఆరోహణ్ 2026 అనే శీర్షికతో చాంపాపేటలోని మినర్వా గార్డెన్స్‌లో అత్యంత ఉత్సాహభరితంగా మరియు ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు హాజరై, పాఠశాల ప్రగతి ప్రయాణంలో ఈ వేడుకను మరపురాని ఘట్టంగా నిలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా డా. వి. సరళ, టెక్నాలజీ డైరెక్టర్, ఆర్‌సీఐ, డీఆర్‌డీఓ గారు హాజరయ్యారు. ఆమె తన ప్రసంగంలో శాస్త్రీయ దృక్పథం, ఆవిష్కరణ, క్రమశిక్షణ మరియు పట్టుదల వంటి విలువలు భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులు పెద్ద కలలు కని, అంకితభావంతో మరియు నిజాయితీతో కృషి చేయాలని సూచించారు.

**గౌరవ అతిథులుగా** శ్రీనివాసులు సిరంథాస్ ప్రిన్సిపాల్, కాలేజ్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్, నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్), రాజు కీర్చిపల్లి , కో–ఫౌండర్, ఇన్‌ఫోర్టెకార్ప్ సొల్యూషన్స్ లిమిటెడ్, లండన్ (యూకే), హాజరై తమ మాటల ద్వారా విద్యార్థులను విశేషంగా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగాసంగీత దర్శకురాలు ఎ. జె. సంధ్య వర్షిణి గేయ రచయిత మరియు జానపద గాయకుడు సంపత్ కుమార్ హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమానికి జిట్టా సురేందర్ రెడ్డి , చైర్మన్, మరియు కె. గోవర్ధన్ రెడ్డి , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, త్రివేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధ్యక్షత వహించగా, శారద , ప్రిన్సిపాల్, త్రివేణి పాఠశాల సమర్థ నాయకత్వంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాఠశాల వార్షిక నివేదికలో విద్యా విజయాలు, సహపాఠ్య కార్యకలాపాలు మరియు పాఠశాల సాధించిన సమగ్ర పురోగతిని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద మరియు ఆధునిక నృత్య కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుని ఉత్సాహభరితమైన చప్పట్లను అందుకున్నాయి. కృతజ్ఞతా నివేదికతో కార్యక్రమం ముగిసింది. ఆరోహణ్ 2026 ప్రతిభ, విలువలు, సంస్కృతి మరియు సహకారానికి ప్రతీకగా నిలిచి, సమగ్ర విద్య మరియు సర్వాంగీణ విద్యార్థి వికాసానికి శ్రీ త్రివేణి పాఠశాల నిబద్ధతను మరోసారి చాటిచెప్పింది.

# రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలి







### రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక......**రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని, అదే విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు..మంగళవారం స్థానిక అబ్బాస్ నగర్ లోని కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సెల్ డీడ్‌ల స్వీకరణ, డాక్యుమెంట్ల నమోదు విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఫైళ్ల భద్రత, కంప్యూటరైజ్డ్ ఎంట్రీలు, ప్రజలకు అందుతున్న సేవల తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.. డబుల్ రిజిస్ట్రేషన్ లాంటివి జరగకుండా రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఈసీ వెరిఫికేషన్ తో పాటు ప్రతి డాక్యుమెంట్‌ను ఒకటి, రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు జరగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లలో వివరాలు సరిగా నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు... రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు అనవసర జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో సేవలు అందజేయాలన్నారు.స్లాట్ బుకింగ్ లో సర్వర్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అక్కడే ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ పనులు ఏ విధంగా చేస్తున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా, స్లాట్ బుకింగ్ చేసుకున్న వెంటనే పిలిపిస్తున్నారా, లేదంటే ఎక్కువ సమయం వేచి ఉండే విధంగా చేస్తున్నారా అని కలెక్టర్ ప్రజలను ఆరా తీశారు.. స్లాట్ బుకింగ్ చేసిన వెంటనే నిర్దేశించిన సమయానికి పిలుస్తున్నారని, పూర్తి అవ్వగానే డాక్యుమెంట్ లు కూడా ఇస్తున్నారని కలెక్టర్ కి తెలిపారు.సమావేశంలో కర్నూలు ఇన్చార్జి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, కర్నూలు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వర ప్రసాద్, రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో మెరిసిన సర్జరీ పీజీ విద్యార్థులు....

### 12 మంది పిజి విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు. ల్ణ అభినందించిన అడిషనల్ డి.యం.ఇ & కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ...



**కర్నూలు నంది పత్రిక...**దేశవ్యాప్తంగా మెడిసిన్, పీజీ పూర్తి చేసిన తర్వాత సూపర్ స్పెషాలిటీ వైద్య కోర్సులలో ప్రవేశం కొరకు నిర్వహించే "నీట్ ఎస్.ఎస్" లో కర్నూల్ మెడికల్ కళాశాల సర్జరీ విభాగపు పీజీ వైద్యులు 12 మంది ఉత్తమ ర్యాంకుల సాధించడం పట్ల సర్జరీ విభాగపు పీజీ లను విభాగాధిపతి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరి చరణ్ ను అడిషనల్ డీఎంఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె చిట్టి నరసమ్మ అభినందించారు. ఫలితాలు విడుదలైన సందర్భంగా ప్రిన్సిపల్ ను కలవడం జరిగింది. వీరిలో డాక్టర్ విష్ణు శ్రీకర్ రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 65 ర్యాంకు సాధించడం జరిగింది. ఇదే విద్యార్థి పిజీ పరీక్షల్లో కూడా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది. శ్రీకర్ రెడ్డి సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీలో సూపర్ స్పెషాలిటీ చేయాలనుకుంటున్నానని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ హరి చరణ్ మాట్లాడుతూ తన విభాగపు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల సంతోషంగా ఉందని మంచి పట్టుదలతో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ర్యాంకులు వచ్చిన వారిలో ముఖ్యశీగా ఉదయ శంకర్ 125 ర్యాంక్,కె. వినీతా రెడ్డి 210, అంబటి తేజేశ్వర్ రెడ్డి 324,ఆర్. శిరీష 378 ర్యాంక్,జి. అనంత్ నివేష్ 668,పి. మహమ్మద్ సర్ఫరాజ్ 926,వి. పవన్ కళ్యాణ్ 936,వి సాయి చరణ్, టి. మహేంద్ర బాబు,ఇ. అనిల్ కుమార్, జి. సాయి హరీష్ రెడ్డి లు ర్యాంకులు సాధించడం జరిగింది.డా. విష్ణు శ్రీకర్ రెడ్డి, తేజేశ్వర్ రెడ్డి లు సీనియర్ రెసిడెంట్లు గా వున్నారు. ఈ కార్యక్రమంలో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ ఎం కోటి రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ విజయ్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

# బేతంచెర్లలో బిజెపి నియోజక వర్గ స్థాయి నాయకులతో సమావేశం.



### జై శ్రీరామ్ జై జై శ్రీరామ్.

**బేతంచెర్ల జనవరి 27 ( నంది పత్రిక ).**డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాల భారతీయ జనతా పార్టీ నాయకులకు కార్యకర్తలకు 29-01-2026 గురువారం, మధ్యాహ్నం 3గంటల నుండి బేతంచెర్ల పట్టణం లోగల సౌత్ ఇండియా ఆఫీస్,స్వాతి హోటల్ పక్కన నుండి ర్యాలీతో ప్రారంభ మగును.ఈర్యాలీకిముఖ్య అతిథులుసన్నారెడ్డి దయాకర్ రెడ్డి(రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాయలసీమ జోనల్ ఇంచార్జ్),డాక్టర్ అభిరుచి మధు(బిజెపి నంద్యాల జిల్లా అధ్యక్షులు),సందు వెంకటరమణ (నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు, డోన్),హాజరై ర్యాలీలో పాల్గొంటారు.సమావేశ ముఖ్య ఉద్దేశంఏమనగా పార్టీ సంస్థాగత విషయాల గురించి దిశ నిర్దేశం,బూతు స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ బలోపేతం గురించి సూచనలు, వివిధ క్షేత్రాల నుండి బిజెపి పార్టీలోకి నాయకుల చేరిక అలాగే ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల సమీక్ష, నియోజకవర్గ స్థాయి నాయకులతో కార్యకర్తలతో ముఖాముఖి మొదలగు అజెండాలతో సమావేశం జరుగును.కావున ఈ సమావేశానికి బేతంచర్ల, డోన్, ప్యాపిలి మండలాల నుండి,ప్రతి ఒక్క టౌన్ మరియు కమిటీ సభ్యులు అందరూ హాజరు కావాలని రాష్ట్ర మరియు జిల్లా పార్టీ నుండి మనకు ఆదేశాలు వచ్చాయి. అలానే వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు అందరూ సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలయునని బేతంచెర్ల బిజెపి ముఖ్య నాయకులు మంగళవారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.



# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశా పత్రం అందుకున్న కమీషనర్.

**బేతంచెర్ల జనవరి 27 ( నంది పత్రిక ).** రిపబ్లిక్ డే సందర్భంగా నంద్యాల జిల్లా బేతంచెర్ల నగర పంచాయితీ కమీషనర్ డి.హరిప్రసాద్, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా చేతుల మీదుగా, ఉత్తమ కమీషనర్ గా అవార్డు అందుకున్న సందర్భంగా, బేతంచెర్ల నగర పంచాయితీ చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి,వార్డుకౌన్సిల్ సభ్యులు, పుర ప్రముఖులు, బేతంచెర్ల నగర పంచాయితీ సిబ్బంది, నగర వాసులు కమీ షనర్ హరిప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియ జేస్తూ సంతోషం వ్యక్తం చేశారు.



# రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామిని వాడుకున్నది ఎవరు?

## మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి సూటి ప్రశ్న

పోరుమామిళ్ల జనవరి 27 (నంది పత్రిక ):తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు, చేపల నూనె కలిసినట్లు గతంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలపై, సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన సీబీఐ విచారణలో అలాంటి కల్తీ జరగలేదని స్పష్టమైన నివేదిక వెలువడిన నేపథ్యంలో, మాజీ ప్రభుత్వ సలహాదారు శ్రీ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. చంద్రబాబు నాయుడు గతంలో మాట్లాడుతూ, “ఎవరైనా వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అపవిత్రం చేస్తే ఈ జన్మలోనే శిక్ష అనుభవిస్తారు” అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తిరుమల లడ్డూ ప్రసాదంలో పంది కొవ్వు, జంతువుల కొవ్వు, చేపల నూనె వాడారంటూ గత ప్రభుత్వాలపై ఆరోపణలు చేయడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని నాగార్జున రెడ్డి అన్నారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు విచారణలో భాగంగా సీబీఐ సమర్పించిన చార్జిషీట్‌లో, లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదా చేపల నూనె కలవలేదని స్పష్టంగా పేర్కొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. టీటీడీ తరఫున హాజరైన న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా ని, “నెయ్యిలో కల్తీ జరిగిందని ఏ ఆధారంపై చెప్పారు? లడ్డూ కల్తీ జరిగిందని నిరూపించే ల్యాబ్ రిపోర్ట్ ఏది?” అని న్యాయస్థానం ప్రశ్నించగా, సరైన సమాధానం లేకపోవడం గమనార్హమన్నారు.

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి బాధ్యతాయుతంగా మాట్లాడాల్సిన ముఖ్యమంత్రి ఆధారాలు లేకుండా ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సరికాదని సుప్రీంకోర్టు స్పష్టం చేయడం కూటమి ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా భావించాల్సిన విషయమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ “నేను సనాతన హిందువును” అంటూ చేసిన వ్యాఖ్యలు మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా ఉన్నాయని విమర్శించారు. “అయోధ్య రామునికి లక్ష లడ్డూలు పంపిస్తారా?” వంటి వ్యాఖ్యలు హిందూ సమాజాన్ని రెచ్చగొట్టేలా ఉన్నాయని, వాస్తవాలు తెలుసుకోకుండా ఆవేశంతో మాట్లాడటం బాధ్యతారాహిత్య మన్నారు. ఇక బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఈ అంశంపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతారో చెప్పాలని నాగార్జున రెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రభుత్వంలో టీటీడీ ఈవో అయిన ఐఏఎస్ అధికారి కూడా “లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడలేదని తిరస్కరించి వెనక్కి పంపాం” అని వెల్లడించిన విషయాన్ని గుర్తు చేశారు. నీచ



రాజకీయాల కోసం వెంకటేశ్వర స్వామి నామాన్ని వాడుకొని అబద్ధపు ప్రచారం చేసిన వారు ఎవరో ఇప్పుడు ప్రజలకు స్పష్టమైందని అన్నారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి గారే త్వరలో ఎవరికెవరికీ బుద్ధి చెప్పాలో తేలుస్తారని వ్యాఖ్యానించారు. సోషల్ మీడియా ద్వారా వాస్తవాలు ప్రజల ముందుకు వచ్చిన తర్వాత, అప్పట్లో ఆరోపణలు చేసిన ఎల్లో మీడియా పత్రికలు, నాయకులు ఇప్పుడు మౌనం వహిస్తున్నారని నాగార్జున రెడ్డి తెలిపారు.ల

# రాష్ట్రస్థాయి దివ్యాంగ క్రీడలలో నంద్యాల జట్టు

## -నెల్లూరులో రాష్ట్ర స్థాయి పారా స్పోర్ట్స్ లో పాల్గొంటున్న గౌతమ్,నవీన్,ఇమ్రాన్, శ్రీనివాసులు



నంద్యాల ప్రతినిధి. జనవరి 27 . (నంది పత్రిక ):నెల్లూరులో ఏ.సీ. సుబ్బారెడ్డి స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి పారా స్పోర్ట్స్ ( దివ్యాంగ క్రీడలు) అథ్లెటిక్ పోటీలలో రుద్రవరం కు చెందిన గౌతమ్ ( జావలిన్, షాట్ పుట్), ఆత్మకూరు కు చెందిన ఇమ్రాన్ ( షాట్ పుట్, జావలిన్, లాంగ్ జంప్), వెంకటేశ్వరపురం కు చెందిన నవీన్ ( 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, షాట్ పుట్), చిందుకూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు ( డిస్కస్ త్రో, జావలిన్) నంద్యాల జిల్లా తరపున పాల్గొంటున్నారు. వీరు గతంలో రాష్ట్ర, జాతీయస్థాయిలో పతకాలు సాధించడం జరిగింది.నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ సంఘం తరపున అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, కార్యదర్శి ఎం.పి.వి.రమణయ్య వీరిని సత్కరించి 6 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో క్రీడలలో పాల్గొని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో రాణించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన క్రీడా పాలసీలో పారా స్పోర్ట్స్ లో వివిధ స్థాయిలలో సాధించిన విజయాల ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాలు కేటాయిస్తున్నారని అన్నారు. నెల్లూరులో ఈ నలుగురు పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించడంతో పాటు నెల్లూరు లో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ మాఘం గౌతం సహకారంతో వసతి సౌకర్యం కూడా కల్పించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులు క్రీడలలో పాల్గొనాలని ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందజేసి ప్రోత్సహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు, జిల్లా పారా స్పోర్ట్స్ కార్యదర్శి ఎం. పి.వి. రమణయ్య, నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేశుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరుత సంచారం







## అప్రమత్తమైన అధికారులు

బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 27 : నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న నాయిని చెరువు పరిసరాల్లో గత కొద్దిరోజులుగా చిరుత పులి సంచారం చేస్తూ ఉంది రాత్రిపూట గూడెంలో పడుకొని ఉన్న వీధి కుక్కలను వేటాడుతూ విందు చేసుకుంటూ ఉంది. ఈ సంఘటనతో చెంచుగూడెంలో గిరిజనులు భయంతో గిజగిజలాడి పోతున్నారు. తెలుగు గంగ కాలువ అవతలి వైపు చాలా సంవత్సరాల కాలం నుండి నాయుని చెరువు గూడెంలో నివాసం ఉంటూ ఉన్నారు. గూడానికి 50 మీటర్ల దూరంలోనే అటవీ ప్రాంతం నెలకొని ఉంది. గత దశాబ్ద కాలం నుండి అటవీ ప్రాంతం నుండి కలప రవాణా కాకుండా అటవీశాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ఉన్నారు. ఈ కారణంగా జనావాసం కూడా తగ్గిపోవడంతో పాటు అడవులు దట్టంగా పెరగటం వల్ల చిరుతపులుల సంతతి కూడా బాగా పెరిగిపోయిందని తెలుస్తోంది. నీటి సౌకర్యం కూడా పుష్కలంగా ఉండటంతో చిరుతపులులు గ్రామాలకు సమీపంలోనే సంచరిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే చిరుత పులి ఒకటి చెంచుగూడెంలో రాత్రి వేళల్లో ప్రవేశించి కనపడిన కుక్కలను వేటాడుతూ ఉంది. ఈ సంఘటన వెలుగులోకి రావడంతో అటవీ అధికారులు అప్రమత్తమయ్యారు. చిరుత పులి సంచారం పై అటవీ అధికారులు పలువురు గిరిజనులను విచారించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నాసిర్ ఝూ ఆదేశాల మేరకు ఫారెస్ట్ శిక్షణ ఆఫీసర్ నాగరాజు, గార్డు హైమావతి గూడెంలో రెండు కోల్డ్ బ్యాగ్ కెమెరాలను ఏర్పాటు చేశారు. కెమెరాల ఏర్పాటు వల్ల చిరుత పులి సంచారాన్ని గుర్తించే వీలుంటుందని అటవీ అధికారులు పేర్కొంటున్నారు.

**గూడెంలో వీధిలైట్లు ఏర్పాటు** చెంచుగూడెంలో అధికార యంత్రాంగం మంగళవారం వీధి లైట్ల సౌకర్యాన్ని కల్పించింది. వారం రోజుల క్రితమే రాష్ట్ర ఎస్టీ కమిషన్ వెంకటప్ప వెలుగోడు లో గిరిజనులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన నేపథ్యంలో గిరిజనులు గూడెంలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తెచ్చారు. కమిషన్ సభ్యుడు ఆదేశాల మేరకు డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం ఇన్చార్జి కార్యదర్శి శ్రీకాంత్ చెంచుగూడెంలో పర్యటించారు.గూడెంలో ఎల్ఈడి విద్యుత్ బల్బుల సౌకర్యాన్ని కలిగించారు. గూడెంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోవడంతో వాటిని నిర్మూలించేందుకు గడ్డి మందును పిచికారి చేయించారు.

# తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ జిల్లా నాయకుల వర్క్ షాప్ కు హాజరైన ఫిరోజ్





నంద్యాల సిటీ బ్యూరో జనవరి 27 ( నంది పత్రిక ) మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యుల శిక్షణా కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు గౌరు చరిత రెడ్డి గారితో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ గారు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్‌లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు,జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గారు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గారు రాష్ట్ర మంత్రి అచ్చం నాయుడు గారు తదితర సీనియర్ నాయకులు పాల్గొని, బూత్ స్థాయి నుంచే పార్టీని మరింత పటిష్టంగా నిర్మించాల్సిన అవసరాన్ని స్పష్టంగా వివరించారు. నాయకత్వ నైపుణ్యాల పెంపుదల, కార్యకర్తలను ప్రజలతో మరింత దగ్గర చేసే వ్యూహాలు, కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో విశృతంగా తీసుకువెళ్లడం,ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్య, దుష్ప్రచారాలను బలంగా ఖండిస్తూ నిజాలను వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతపై వక్తలు సుదీర్ఘంగా దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం వెల్లివిరిసింది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి కూటమి ప్రభుత్వం పై ప్రజల నమ్మకాన్ని మరింత బలోపేతం చేయాలన్న సంకల్పం ఈ వేదికపై స్పష్టంగా ప్రతిబింబించింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల మంత్రులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు, అన్ని జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# సాంకేతిక పరిజ్ఞానం తో నేర నియంతరణకు కృషి..





## రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మహిళలపై జరిగే నేరాలపై అవగాహన కల్పించండి.

## జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్షా సమావేశం

## జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్.

నంద్యాల బ్యూరో, జనవరి27(నంది పత్రిక):- నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ జిల్లా పోలీసు అదికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులు వాటి స్థితిగతులు, నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు తీరుతెన్నులు వాటి పురోగతిపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి సమీక్షా నిర్వహించి నేరనియంత్రణకు, పెండింగ్ కేసుల దర్యాప్తు, నేరస్థులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని( సుధర్శన్, గాండీవ)మొదలగు వాటిని ఉపయోగించుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ల వారీగా యు ఐ కేసులు తగ్గించుకోవాలన్నారు. నిర్ణీత గడువులోపు పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలన్నారు. మహిళల భద్రత, సైబర్ క్రైమ్, శాంతి భద్రతల పరిరక్షణ, గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, ప్రాపర్టీ, చీటింగ్, రోడ్డు ప్రమాదాలు తదితర కేసులపై సమీక్షించారు. వాటి పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకొని దొంగిలించిన సొత్తును రికవరీ చేయాలన్నారు. బీట్లు, పికెట్స్ ఏర్పాటు చేసుకొని అధికారులు తరుచుగా బీట్ చెక్ చేస్తూ సిబ్బందికి సూచనలు ఇవ్వాలన్నారు. దొంగతనాలు, దోపిడీలు, తదితర నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ నేరాలకు పాల్పడేవారిపై పీడీ యాక్ట్ ఉపయోగించి జిల్లా బహిస్కరణకు చర్యలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా విధులు నిర్వహించాలి.భౌతిక దాడులు జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూనే రోడ్డు రవాణా సంస్థ, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు భద్రత కొరకు వారు ఎక్కువగా సంచరించు ప్రదేశాలలో ప్రత్యేక దృష్టి ఉంచి పెట్రోలింగ్ పెంచడంతో పాటు నిఘా కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలేజీలు , వసతి గృహాలు మరియు ప్రార్థన ఆలయాలు చర్చి , మసీదు , దేవాలయ పరిసర ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టులో ఉన్న పెండింగ్ కేసులను త్వరగా ట్రయల్ కు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు. ఎం . జావళి ఆల్ఫోన్స్, ప్రమోద్, రామంజి నాయక్, శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# అనధికార కట్టడాలకు క్రమబద్ధీకరణ తప్పనిసరి

## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు నంది పత్రిక..... నగరంలో ఉన్న ప్రతి అక్రమ, అనధికార కట్టడాన్ని తప్పనిసరిగా క్రమబద్ధీకరించాల్సిందేనని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్లానింగ్ కార్యదర్శులతో లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్), బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్ (బి.పి.ఎస్) పథకాల కింద వచ్చిన దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు.ప్రతి సచివాలయ పరిధిలో ప్లానింగ్ కార్యదర్శి నేతృత్వంలో అమెనిటీస్, వెల్ఫేర్ కార్యదర్శులు గుర్తించిన అనధికార లేఅవుట్లు, అక్రమ నిర్మాణాల సంఖ్యకు, వాటికి సంబంధించి వచ్చిన దరఖాస్తులకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నెలలు గడుస్తున్నప్పటికీ సుమారు మూడు వేల అనధికార నిర్మాణాలను గుర్తించగా, కేవలం 425 దరఖాస్తులే రావడం ఏమిటని ప్రశ్నించారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్‌కు ఏప్రిల్ 23 వరకు, బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్‌కు మార్చి 11 వరకు మాత్రమే దరఖాస్తుల స్వీకరణకు గడువు ఉందని పేర్కొంటూ, వీటిపై విభాగాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, కింది స్థాయి సిబ్బంది పనితీరును సమీక్షించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల సాధనలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# రుద్రవరం ఆదర్శ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం





## విద్యార్థుల ప్రతిభకు పట్టాభిషేకం ముఖ్య అతిథిగా పాల్గొన్న తహసీల్దార్ ధోనీ అల్ఫ్రెడ్

**రుద్రవరం ప్రతినిధి జనవరి 27 (నంది పత్రిక):** మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక తహసీల్దార్ ధోనీ అల్ఫ్రెడ్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని, పాఠశాల అభివృద్ధి పథంలో దూసుకుపోతుండటం అభినందనీయమని కొనియాడారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, గత విద్యా సంవత్సరంలో విద్య, క్రీడలు, సైన్స్ ప్రాజెక్టులు మరియు స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.

ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాల ఉన్నతికి సహకరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాల కోసం సమిష్టిగా కృషి చేస్తామని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీ, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.





## విద్య యొక్క విలువను గుర్తించండి, అది మీ ఉజ్వల భవిష్యత్తుకు పునాది:రవీంద్రారెడ్డి



**శ్రీ అవధూత కాశినాయన జనవరి 27( నంది పత్రిక ):** కాశినాయన మండలం నరసాపురం మోడల్ స్కూల్లో మంగళవారం ఫేర్వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి అధైర్య పడకుండా ధైర్యంగా ఒక దృఢ సంకల్పంతో పరీక్షలు రాసి కన్న తల్లిదండ్రులకు పాఠశాలకు రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు. పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను అభివృద్ధి చేసేందుకే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు తీసుకొని విద్యావ్యవస్థలో నూతన వరవడులు సృష్టిస్తూ విద్యార్థుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థి మన తల్లిదండ్రులు ఏ విధంగా కష్టపడుతున్నారనే అంశాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్నప్పుడే విజయం సాధించిన వాళ్ళమవుతామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపుతో పాటు ఉన్నత స్థానాల్లో ఉద్యోగాలను సాధించే అవకాశాలు ఉంటాయన్నారు. జిల్లా, రాష్ట్ర,దేశ ఉన్నతాధికారులుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారు ఎందరో ఉన్నారన్నారు. ఇటీవల కడప జిల్లాకు చెందిన యువ మహిళ అయినా శ్రీ చరణి ఒక ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్రంలోనే కాకుండా దేశ క్రికెట్ జట్టులో పాల్గొని మన జిల్లాకు,రాష్ట్రానికి ఎంతో పేరు తీసుకొచ్చిందన్నారు. ఆమెకు క్రీడల్లో ఉన్న దృఢ సంకల్పమే మన దేశం తరపున క్రికెట్ ఆడి విజయం సాధించడంతో ఈరోజు ఒక ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాన్ని ఉన్నత స్థానంలో నిలబెట్టింది అన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఇటీవల మోడల్ స్కూల్ ను సందర్శించి మౌలిక వసతులు లేవని గుర్తించి వెంటనే వాటి పరిష్కారం చూపమన్నారు. అతి త్వరలో విద్యార్థులకు సీసీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షఫీ, ప్రిన్సిపాల్ సౌజన్య, స్థానిక టిడిపి నాయకులు పోలిరెడ్డి, ఈశ్వర్ రెడ్డి, శంకర్,విద్య కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్,అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.




# కర్నూలు 37 వ రహదారి భద్రత వారోత్సవాలు




## ఉపరవాణా కమిషనర్ ఎస్ శాంతకుమారి,

**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు 37 వ రహదారి భద్రత గురించి, జి.పుల్లా రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ, కర్నూలు నందు ఇంజనీరింగ్ విద్యార్థులకు మరియు సిబ్బందికి రోడ్డు భద్రత గురించి వివరిస్తూ, ఎంతో బాగా చదువుకొని మంచి ఉద్యోగాలకు తెచ్చుకొని చిన్న పొరపాట్లు వలన రోడ్డు ప్రమాదంలో గాయపడుతున్నారు .మరియు మరణిస్తున్నారు, వర్షాకాలములో మరియు చలికాలములో ఎక్కువగా వర్షము మరియు పొగమంచు వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతాయి అందువలన ఆ కాలములో తక్కువ వేగముతో వాహనాలు నడిపి ప్రమాదాలు జరగకుండా కాపాడుకోవాలి అని అన్నారు, ఇయర్ ఫోన్ మరియు బ్లూ టూత్ వాడుతూ వాహనములు డ్రైవ్ చేయకూడదు అని చెప్పారు మరియు 18-45 సంవత్సరముల మధ్య వారు ఎక్కువగా ఆక్సిడెంట్ చేస్తున్నారని అన్నారు, అక్టోబర్ నెలలో జరిగిన బస్సు ప్రమాదంలో చిన్న బైక్ ఆక్సిడెంట్ ద్వారా బస్సు ఢీకొని ఆ తప్పిదము వలన 19 మంది చనిపోయారు అని అన్నారు. మద్యము తాగి డ్రైవింగ్ చేయకూడదని, విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ చేయరాదని, రాత్రి 10.00 తర్వాత వీలైనంత వరకు డ్రైవింగ్ చేయరాదని అలాగే ఓపిగ్గా డ్రైవింగ్ చేయాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని, హెల్మెట్, సీట్ బెల్టు ధరించడము వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహనా కల్పించడము జరిగినది. రోడ్డు భద్రత పైన ప్రతిజ్ఞ చేయించటము జరిగినది. సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ప్రాంతీయ రవాణా అధికారి . ఎల్. భరత్ చవాన్, కర్నూలు వారు రోడ్డు భద్రత గురించి వివరిస్తూ కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన "గుడ్ సమారిటన్" "రాహ్ వీర్" పతకము ద్వారా ఎదైనా ఆక్సిడెంట్ జరిగినపుడు మొదటి గంటలోగా గాయపడిన వారిని ఆసుపత్రికి తీసుకువెళితే 25,000 నగదు ప్రోత్సహకాన్ని ప్రభుత్వము అందిస్తుందని మరియు వ్యక్తిగతముగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడటము జరుగుతుందని చెప్పారు. రోడ్డు భద్రత పైన వీడియో ప్రదర్శించడము జరిగినది, పవర్ పాయింట ప్రజెంటేషన్ ఇవ్వడము జరిగింది.మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్లు కే. మల్లికార్జున, ఆర్.వి మధుసూదన్, కె రవీంద్ర కుమార్ , ఎంవి సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, వి బాబు కిషోర్ పాల్గొన్నారు. ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆర్.సుస్మిత,డీన్ డా. కె. దేవకీ దేవి, డా. యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఎమ్మెల్యే - గిత్త జయ సూర్య





**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి సమస్య సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు మంగళవారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం సమావేశ భవనంలో ఎంపీడీవో దాసరి మేరి అధ్యక్షతన ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కరించాలి సూచించారు జిల్లాలో నందికొట్కూరు నియోజకవర్గం సమస్యల పరిష్కారంలో మొదటి స్థానంలో ఉందని కొత్తపల్లి మండలం మూడవ స్థానంలో ఉంది అన్నారు. అధికారులు మరింత కష్టపడి కొత్తపల్లి మండలాన్ని మొదటి స్థానానికి తీసుకురావాలన్నారు ప్రజా సమస్యలు లేకుండా పరిష్కారంచిన ప్రతి శాఖ అధికారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో 23 అర్జీలు వచ్చాయన్నారు అందులో రెవెన్యూకు 8, ఎంపీడీఓ 2, ఏవో (పిఆర్&ఆర్డి) 3, విద్యుత్ శాఖ 3, ఎన్‌ఎచ్ఎఐ 1,విద్య శాఖ 1,డిపివో 1,ఏ ఈ (పిఐయు) 1,ఏ ఈ-ఎంఐ 3,అర్జీలు వచ్చాయన్నారు, ప్రధానంగా రెవిన్యూ నుంచి అధిక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రాబోవు రోజుల్లో సమస్యలు తలెత్తకుండా రెవెన్యూ అధికారులు చూసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధి అంటే ఏంటో గత పాలకులకు తెలిసేలా పనులు చేసామన్నారు పల్లె పండుగ పేరుతో మండలంలో అనేక గ్రామాల్లో సిసి రోడ్లను వేశమన్నారు సీఎంఆర్ చెక్కులను గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి పేదవాడికి అందిస్తున్న ఘనత టిడిపికే సొంతమన్నారు మండల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులలు అధికారులు మరింత కష్టపడాలని అన్నారు అధికారులందరూ తన పని చేస్తున్న శాఖకు ప్రజలకు ప్రజా సేవకుడిగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఉమారాణి ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరమ్మ డిప్యూటీ ఎంపీడీవోలు సుబ్బారావు, శర్మ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మహమ్మద్ జుబేర్ పంచాయతీరాజ్ ఏఈ మద్దిలేటి ఏపీఓ విమలమ్మ, ఐటీడీఏ ఏపీవో రాజు నాయక్ ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ

## లక్ష్యాన్ని సాధించే వరకు కృషి చేయాలి.. బీసి ఇందిరమ్మ

### ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 10 వ తరగతి పెర్వల్ డే





**బనగానపల్లె జనవరి 27నందిపత్రిక** 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థుల ఉత్తీర్ణతను మెరుగుపరచేందుకు ప్రభుత్వము ప్రకటించిన 100 రోజుల ప్రణాళిక లో భాగంగా మంగళవారం బాలికల ఉన్నత పాఠశాల, ఇల్లూరి కొత్తపేట పాఠశాలలో ఫేర్వెల్ కార్య క్రమం నిర్వహించడం జరిగినది.బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా రోడ్డుమరియు భవనాల శాఖా మంత్రివర్యులు బి సి జనార్ధన రెడ్డి సతీమణి బి సి ఇందిరా రెడ్డి హాజరు కావడం జరిగింది .వారు 10 వ తరగతి విద్యార్థినులతో మమేకమై వారి చిన్నప్పటి ఘటనలు,రాజకీయం లోకి వచ్చి భర్తకు సపోర్టుగా గ్రామ గ్రామాలు తిరుగుతూ ప్రజల తో మాట్లాడే విధానం ఎలా అలవర్చుకున్నారు ,ఏ విధంగా స్టేజ్ ఫియర్ పోగొట్టుకొని అనర్గళం గా మాట్లాడటం నేర్చుకున్నారో వివరిస్తూ పిల్లలు కూడా స్టేజ్ ఫియర్ లేకుండా పాఠ శాల స్థాయిలో నే నేర్చుకోవాలని సూచించారు. ఇప్పటి నుండే వారి లక్ష్యం ఏమిటో నిర్ణయం తీసుకొని దానిని సాధించ డానికి కృషి చేయాలని సూచించారు. ఈ వయసులో కొన్ని పొరపాట్లు చేసే అవకాశం ఉంది కావున అలాంటి వాటికి దూరంగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పిన మాటలు విని మంచి ఫలితాలు సాధించాలని చెప్పారు ఈ సందర్భం గా పాఠ శాల ఉపాధ్యాయ బృందానికి అవసరం అయిన దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే 35 టేబుల్స్ ను విరాళం గా ఇవ్వడం జరిగింది ఈ సందర్భం గా వారినీ పాఠ శాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సత్కరించారు.



## కోయిలకుంట్ల లో వైసీపీ సచివాలయ కమిటీ సంఘాలు



**కోయిలకుంట్ల జనవరి 27నందిపత్రిక** వైఎస్సార్సీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సచివాలయాల కమిటీ,అనుబంధ సంఘాల కమిటీ ల నియామకం మంగళవారం కోయిలకుంట్ల పట్టణం కానాల అంకిరెడ్డి కాలనీ నందు పట్టణ సచివాలయాల కమిటీ ల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో కోయిలకుంట్ల మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు బివి నాగార్జున రెడ్డి ,జిల్లా వైఎస్సార్సీపీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ చిక్కేపల్లి ప్రసాద్ రెడ్డి, కోయిలకుంట్ల మండల యువజన విభాగం అధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నూతన సచివాలయాల కమిటీ,అనుబంధ సంఘాల కమిటీ ఏర్పాటు గావించారు.పట్టణంలోని ఐదు సచివాలయాల కమిటీ , అనుబంధ సంఘాల కమిటీ లు ఏర్పాటు చేశారు వైఎస్సార్సీపీ నాయకులు,బూత్ కమిటీ కన్వీనర్లు,సభ్యులు,పట్టణ అనుబంధ సంఘాల కన్వీనర్లు,సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.

## సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి



**మంత్రాలయం , జనవరి 27, :-** మంత్రాలయం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లు కు మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పంచాయతీ అధికారులతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు. జిల్లా పరిషత్ నిధులతో కాలనీలో 5 రోడ్లు కు రూ. 15.5లక్షల తో సీసీ రోడ్లు నిర్మిస్తున్నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. అంతకు ముందు గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కు వైఎస్సార్ సీపీ నాయకులు బొజ్జప్ప , రొగప్ప , హనుమంతు , రవిరెడ్డి లు స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భీంరెడ్డి , మండల ఇన్చార్జ్ విశ్వనాథ్ రెడ్డి , పంచాయతీ ఏఈ మల్లయ్య , డిఈ ఇంజనీర్ అసిస్టెంట్ పద్మ , వైసీపీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## విష్ణ హాస్పిటల్ రిపబ్లిక్ డే క్యాంపుకు విశేష స్పందన...

### రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన మెగా హెల్త్ చెకప్ ను వినిగించుకున్న నంద్యాల జిల్లా ప్రజలు..

### మేనేజింగ్ డైరెక్టర్ డా.జె.వికాస్ కు గౌరవ సన్మానం..



**నంద్యాల జనవరి 27 నంది పత్రిక:**నంద్యాల విష్ణ హాస్పిటల్ నందు జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా హాస్పిటల్ నందు రిపబ్లిక్ డే మెగా హెల్త్ చెకప్ రూ.2026 క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపు నందు రిజిస్టర్ చేసుకున్న వారికి నిత్య అవసరమైన ఖరీదైన టెస్టులను అతి తక్కువ ధరకు చేయడం జరిగింది.వాటితో పాటు విష్ణ హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ లైనా ఆర్థోపెడిక్ డాక్టర్.జె వికాస్, కంటి వైద్యనిపుణులు డాక్టర్. టి కృష్ణ సాహితి, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్.కె వెంకట మనోహర్ కన్సల్టేషన్ కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. నంద్యాల జిల్లా ప్రజలకు నిత్యం ఇలాంటి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు విష్ణ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.వికాస్ కు నంద్యాల బ్లడ్ బ్యాంక్ సెంటర్ మేనేజింగ్ పార్ట్నర్ బ్లడ్ అచ్యుత్ మరియు ప్రవీణ్ లు సల్వా తో గౌరవ సన్మానం చేశారు.ఇలాంటి మరెన్నో వైద్య సేవా కార్యక్రమాలు నంద్యాల జిల్లా ప్రజలకు అందించాలని వారు కోరారు.

## సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం: రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టడంపై జగ్గారెడ్డి

గణతంత్ర వేడుకల్లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టడంపై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పందించారు. సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజకీయ సంప్రదాయం గతంలో ఎలా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని ఆయన కోరారు. స్వాతంత్రానంతరం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ ఆనవాయతీని కొనసాగించారని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ప్రధానమంత్రి జెండా ఎగురవేస్తే ప్రతిపక్ష నాయకుడిని మొదటి వరుసలో కూర్చోబెట్టేవారని, అది రాజ్యాంగం ఇచ్చిన మర్యాద, ప్రజలు ఇచ్చిన హక్కు అని ఆయన అన్నారు. ప్రస్తుత గణతంత్ర వేడుకల్లో రాహుల్ గాంధీని మూడో వరుసలో కూర్చోబెట్టి అవమానపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రవర్తనను ప్రజలు గమనించాలని ఆయన కోరారు. మోదీ ప్రభుత్వం సంప్రదాయాలను పక్కన పెట్టిందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ మూడో వరుసలో కూర్చున్నందుకు బాధపడరని, ఎందుకంటే ప్రధాని పదవి ఆయన ఇంట్లో పుట్టిందని అన్నారు. నరేంద్ర మోదీ ఇంట్లో ప్రధానమంత్రి పదవి పుట్టలేదని ఆయన ఎద్దేవా చేశారు.న్యాయమైన పాలన, పేదలకు అండగా ఉండే పాలనను రాహుల్ గాంధీ కుటుంబమే అందించిందని జగ్గారెడ్డి అన్నారు. కాబట్టి ఆయనను మూడో వరుసలో కాదు, ఐదవ వరుసలో కూర్చోబెట్టిన బాధపడరని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబం దేశాన్ని 47 సంవత్సరాలు పాలించిందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఇప్పుడు మాత్రం పద్ధతి లేని పాలన కనిపిస్తోందని ఆయన విమర్శించారు. రాహుల్ గాంధీ ఆలోచన, మాట తీరు, ప్రవర్తన అన్నీ సింహంలా ఉంటాయని ఆయన అన్నారు.సింహానికి సింహాసనం అవసరం లేదని, సింహం ఎక్కడ కూర్చుంటే అదే సింహాసనం అవుతుందని ఆయన అన్నారు. మోదీ సింహాసనం మీద కూర్చుంటేనే ప్రధాని అవుతారని ఆయన విమర్శించారు. ప్రియాంక గాంధీ పార్లమెంటులో మోదీని పులిలా వేటాడుతోందని అన్నారు. మంచి పాలన ఇవ్వమని బీజేపీకి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ రాహుల్ గాంధీ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టమని కాదని ఆయన వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ కుటుంబంపై రాజకీయ కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. వాజపేయి లాంటి వారు పార్లమెంటులో ఉండాలని, ప్రతిపక్షంలో ఆయనలాంటి వారు ఉంటేనే అన్ని అంశాలు చర్చకు వస్తాయని ఇందిరా గాంధీ గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. వాజపేయి, అద్వానీ లాంటి వారిని మొదటి వరుసలో కూర్చోబెట్టి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గౌరవించారని అన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే



**మంత్రాలయం , జనవరి 27,** మంత్రాలయం మండలం మాధవరం గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు ముష్టూరు తిమ్మప్ప గత కొద్ది రోజుల క్రితం గుండెకు సంబంధించి శస్త్రచికిత్స చేసుకోని విశ్రాంతి పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి మంగళవారం మండల అధ్యక్షులు జి బీమారెడ్డి , మండల ఇన్చార్జ్ విశ్వనాథ రెడ్డి తో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్యం గూర్చి తిమ్మప్పను అడిగి తెలుసుకున్నారు. అలాగే రచ్చుమర్రి గ్రామానికి చెందిన హనుమంతు కాళ్ళుకు శస్త్రచికిత్స చేయించుకొన్నాడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఉన్నారు.



# మూన్నాళ్ళ ముచ్చటగా ఆక్రమణలు ఎందుకు తొలగిస్తారు.







### పట్టణంలో అన్ని వార్డుల్లో నిరంతరాయంగా ఆక్రమణలు తొలగించండి.

### రోడ్లు,కాల్వలు,ఆవులు,కుక్కల సమస్య పరిష్కరించండి.

**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 27 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలో మూన్నాళ్ళ ముచ్చటగా ఆక్రమణలు ఎందుకు తొలగిస్తున్నారు.పట్టణంలో అన్ని వార్డుల్లో ఆక్రమణలు నిరంతరాయంగా తొలగించాలని కౌన్సిలర్ అబ్దుల్ మజీద్ కౌన్సిల్ లో పేర్కొన్నారు.నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అధ్యక్షతన సాదారణ కౌన్సిల్ సమావేశం జరిగింది.కౌన్సిల్ అజెండాలో పొందుపరిచిన 13 అంశాలను ఒకే చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్స్ పలువురు మాట్లాడుతూ కౌన్సిల్ దృష్టికి తీసుకొని రాకుండా అధికారులు గాంధీ చౌక్ సమీపంలో ఫుట్ పాత్ పై వ్యాపారాలు నిర్వహిస్తున్న ఆక్రమణలు తొలగించారు.ఆక్రమణలు తొలగించడానికి వ్యతిరేకం కాదని అన్నారు.ఆక్రమణలు మూన్నాళ్ళ ముచ్చటగా చేసి వదిలి పెట్టడంతో వ్యాపారులకు భారీగా నష్టం వస్తుందన్నారు. తూ , తూ మంత్రంగా ఒకటి,రెండు రోజులు ఆక్రమణలు తొలగించడం,చెప్ప పెట్టకుండా నిలిపివేయడం లో అంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి అన్నారు.12 వార్డ్ కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ నా వార్డులో వివిధ పనులకు 80 లక్షలు కౌన్సిల్ లో తీర్మానం అయినా దాదాపు 15 నెలల గడుస్తున్న ఒక్క పని ఎందుకు చేపట్టడం లేదని ప్రశ్నించారు.అన్ని వార్డుల్లో రోడ్లు,కాల్వలు వేస్తున్నారు,అవే రోడ్లు,కాల్వలు నా వార్డులో ఎందుకువేయడం లేదని అన్నారు.ఆక్రమణలు తొలగించడం స్వాగతిస్తున్నామని కొన్ని ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని వార్డుల్లో ఆక్రమణలు తొలగించాలని కోరారు.వైస్ చైర్మెన్ గంగిశెట్టి నాగ శ్రీధర్ మాట్లాడుతూ బైర్మల్ వీధి లో సైతం ఆక్రమణలు తొలగించాలని కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.కౌన్సిలర్ తబ్రేజ్ మాట్లాడుతూ మా వార్డులో శానిటేషన్ సరిగా లేదని,మసీదులు,పాఠశాలల వద్ద చెత్తా,చెదారం తొలగించాలని కోరారు.కౌన్సిలర్ తమీమ్ మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉందని,చెత్త తీసుకుపోవడానికి ట్రాక్టర్ లేదని ట్రాక్టర్ సౌకర్యం కల్పించాలని కోరారు.అలాగే పట్టణంలో దోమలు విపరీతంగా ఉన్నాయని ఫ్యాగింగ్,స్ప్రే చేయాలని కోరారు.పట్టణంలో ఎక్కడ పడితే అక్కడ గోవులు అడ్డగా ఉండడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని గో శాలకు తరలించాలని కోరారు.ప్రదంగా అన్ని వార్డుల్లో కుక్కల సమస్య అధికంగా ఉన్నాయని వాటికి ఆపరేషన్లు చేసినా పిల్లలు పడుతున్నాయని కౌన్సిలర్ కృష్ణా కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చి నవ్వులు కురిపించారు.పట్టణంలో విధి లైట్స్,మంచినీటి సమస్యలు అధికంగా ఉన్నాయని,పైపు లైన్ పనులు త్వరితగతిగా పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్స్ వారి సమస్యలు కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు.



## ఈ నెల 29న తెలుగుగంగ నీటి సరఫరాలో అంతరాయం.

### కమిషనర్ ఎన్.మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 27 నంది పత్రిక** తిరుపతి నగరానికి నీటి సరఫరా చేయు తెలుగు గంగ హెడ్ వాటర్ వర్క్స్ నిర్వహణ వలన 29 వ తేదీ గురువారం నగరంలో తెలుగుగంగ నీటి సరఫరా లో అంతరాయం ఉంటుందని నగరపాలక సంస్థ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళం ఫిల్టర్ హౌస్ లీలా మహల్ పంపింగ్ స్టేషన్ వరకు ఉన్న 800 యమ్. యమ్. డయా గ్రావిటి పైప్ లైన్ సి. పి. ఆర్ అపార్ట్మెంట్ వద్ద లీకేజీ అయ్యి త్రాగునీరు వృధా అవుతున్నది. ఈ పైప్ లైన్ మార్చడం, మరమ్మతులు చేపట్టనున్నందున ఈ నెల 29 వ తేదీ గురువారం నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుంది. కావున ప్రజలు సహకరించాలని కమిషనర్ ఎన్. మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి : ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర రెడ్డి



**వెలుగోడు, జనవరి 27 (నంది పత్రిక):** పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం వెలుగోడు ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్స్‌రే యూనిట్‌ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో త్రాగునీటి సమస్య, భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు, ఆసుపత్రి ప్రాంగణంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణం అవసరమని వైద్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తక్షణమే వాటిని అందించి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అలాగే చిన్నపిల్లల ఐసీయూ సెంటర్ ప్రస్తుతం ఇరుకుగా ఉందని, దానిని ఆసుపత్రి పైఅంతస్తుకు మార్చేందుకు అనుమతులు వైద్యులు కోరగా, సానుకూలంగా స్పందించారు.ప్రస్తుతం ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు వెళ్లకుండా ఇక్కడి వైద్య బృందం ఉత్తమ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో మండల సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్ క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్,ఆసార్ వజీర్, మండ్ల శంకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి రజి, ఇంతియాజ్, టైలర్ సయ్యద్, తెలుగు రమణ, బండెల యతీష్, సంజీవరాయ ప్రసాద్, బలుసా రాము, నడిపి సామన్న,వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశం





**విజయవాడ నంది పత్రిక.....** విజయవాడ, గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ నందు బీసీ సంక్షేమ మంత్రి యస్.సవితమ్మ ఆధ్వర్యంలో అన్ని బీసీ కార్పొరేషన్ల చైర్మన్లతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బీసీలకు రాబోయే కాలంలో ఆదరణ-3 పథకం ద్వారా చేతి వృత్తుల వారికి అవసరమైన పనిముట్లు మరియు సబ్సిడీ లోన్లు అందజేయడమే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34% రిజర్వేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని తెలియజేసారు. బీసీలను సామజికంగా కులదూషణ చేయడం గురించి ఈ సమావేశంలో వాడుక భాషలో బీసీలను విమర్శించేలా లేదా కించపరిచేలా ఉన్నటువంటి పదాలను నిషేధించేందుకు త్వరలో బీసీ చట్టాన్ని కూడా తీసుకురానున్నట్లు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సీరియస్ గా తీసుకొని బీసీల యొక్క గౌరవ మర్యాదలు కాపాడేందుకు ముందు ఉంటారని మంత్రివర్యులు యస్. సవితమ్మ తెలియజేసి వాటిని నిషేధిత జాబితాలో చేర్చేందుకు సిద్ధంగా ఉందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ మాట్లాడుతూ బీసీ జనగణ కార్యక్రమంలో మా పంచ వృత్తుల వారిని ఒకటే కులంగా భావించి విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలని సూచించినారు,స్వర్ణకారుల పై దొంగ బంగారం కేసులలో జీవో నెంబర్ 272ని సవరించి స్వర్ణకారులని కేసుల నుండి విముక్తి చేయాలని కోరినారు,విశ్వబ్రాహ్మణులను చారి పప్పు చారి అని కుల దూషణ చేస్తున్నటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి విశ్వబ్రాహ్మణుల యొక్క గౌరవ మర్యాదలు కాపాడాలని ఈ సందర్భంగా కోరినారు, వీటితోపాటు విశ్వబ్రాహ్మణుల యొక్క సమస్యలపై 23 అంశాల పైన మంత్రి కి సవివరంగా వినతి సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ తునికి పాటి శివ, ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ యం.డి పాల్గొన్నారు...



# బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక.....బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి ఆదేశాల మేరకు జనవరి 26 వ తేది నుండి మార్చి 31 వ తేదీ వరకు చైల్డ్ లేబర్ డ్రైవ్ నిర్వహించి, బాల కార్మికులను గుర్తించి పునరావాసం కేంద్రాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా బాల కార్మికులను నియమించుకునే యాజమాన్యాల పై సెక్షన్ 3లా కింద కేసులు నమోదు చేయడంతో పాటు, వారిని సరఫరా చేసే మధ్యవర్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.. రక్షించబడిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి, అవసరమైతే సోషల్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ లేదా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హాస్టళ్లలో చేర్పించాలన్నారు. అలాగే వారికి మెడికల్ ఎగ్జామినేషన్ మరియు సైకియాట్రిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలన్నారు..గత 3 నెలల్లో తనిఖీలు నిర్వహించి ఎన్ని కేసులు నమోదు చేశారని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ప్రశ్నించగా, ప్రతి బుధవారం 'ఆపరేషన్ ముస్కాన్' మరియు ఇతర తనిఖీలు నిర్వహించి, ఇద్దరిని పట్టుకున్నామని కార్మిక శాఖ అధికారి కలెక్టర్ కి వివరించారు.. కేవలం బుధవారం మాత్రమే కాకుండా, వారంలో వేర్వేరు రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు.. కార్మిక శాఖ అధికారులు వారానికి ఎన్ని తనిఖీలు చేశారనే ఫోటోలు, వివరాలను డేట్ మరియు టైమ్ స్టాంప్‌తో సహా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమర్పించాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. కార్మిక సిబ్బంది పనితీరు సరిగ్గా ఉండాలని, ఏదైనా తేడా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని హెచ్చరించారు..సమావేశంలో కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, డిఈఓ సుధాకర్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదాబేగం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, తదితరులు పాల్గొన్నారు.



# చెరువుపల్లెలో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు





బనగానపల్లె. జనవరి 27 . (నంది పత్రిక ):బనగానపల్లె మండలం, చెరువు పల్లె గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటి రోజు ధర్మ ప్రచారకులు బి. జయదేవానంద స్వామి శ్రీమద్రామాయణం పై ప్రవచించారు. సత్సంగాల ద్వారానే మనిషిలో పరివర్తన వస్తుందని నిరంతరం ధార్మిక చింతనతో జీవించాలని సూచించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజు సాయంత్రం స్థానిక భజన మండలి భజన కార్యక్రమాలు, శ్రీమద్రామాయణ, మహాభారతం, భగవద్గీతలపై ధార్మిక ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామిరెడ్డి, చిన్నఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ లక్ష్మీ మద్దిలేటి, పెద్ద మోహన్ రెడ్డి, చిన్న పుల్లారెడ్డి, నాగేశ్, ప్రసాద్, మద్దిలేటి, శేఖర్, పెద్ద తిమ్మయ్యు, మిద్దె భూపాల్, భజన మండలి సభ్యులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త టీడీపీ పార్టీ కోసం కష్టపడి పని చేయాలి

### - ఎమ్మెల్యే గిత్త జయసూర్య






కొత్తపల్లి - నంది పత్రిక : నియోజకవర్గంలోని కార్యకర్తల నుంచి నాయకుల వరకు టిడిపి పార్టీ కోసం కష్టపడాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు మంగళవారం కొత్తపల్లి మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తల సమావేశం టిడిపి పార్టీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రతి కార్యకర్త మొదలుకొని నియోజకవర్గ స్థాయి కార్యకర్త వరకు పార్టీ అభివృద్ధిలో భాగం కావాలన్నారు అభివృద్ధి చేయడం టిడిపి తోనే సాధ్యమని అన్నారు గత పాలనలో పెన్షన్ పెంచడానికి ఐదు సంవత్సరాల కాలవ్యవధి పట్టిందన్నారు టీడీపీ ప్రభుత్వం ఒకేసారి పెన్షన్ పంపు చేశామన్నారు గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వంచి సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టమన్నారు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి అందించమన్నారు కొత్తపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నా వంతు కృషి చేస్తానన్నారు ఎమ్మెల్యేగా నాకు అవకాశం కల్పించిన నియోజకవర్గ ప్రజలందరి సమస్యలపై సేవకుడిగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుంచి నేటి వరకు మండలానికి దాదాపు 36 సార్లు రావడం జరిగిందన్నారు. తాను ప్రజల్లోనే ఉంటూ ప్రజా సమస్యలను లేకుండా చూడడమే తన లక్ష్యమన్నారు. గ్రామస్థాయి నుంచి ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అనంతరం పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్లు నారపరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్ మాజీ సర్పంచ్ బుచ్చిరెడ్డి టిడిపి మండల నాయకులు చంద్రారెడ్డి, శివారెడ్డి, సహదేవుడు, జాహు రూల్లా, మోహన్ యాదవ్, రామిరెడ్డి, జిఎండి రఫీ, రామకృష్ణారెడ్డి, సుధాకర్, స్వామి రెడ్డి, రమణ, స్వామన్న, నారాయణ, జానకి రాముడు, పోత నారాయణ, శివన్న, జంబులయ్య, శేఖర్, దర్గయ్య, రహీమ్ ఖాన్, మన్సూర్, పలు గ్రామాల్లో ఉన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల, ఏపీ మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



నంద్యాల బ్యూరో, జనవరి 27(నంది పత్రిక):- మహానంది మండలంలోని ట్రైబల్ గిరిజన ఆశ్రమ పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, మరుగుదొడ్లు, వసతి గదులు తదితర మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, భోజన ఏర్పాట్లు, పారిశుద్ధ్య పరిస్థితులపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా, భోజనం, వసతి, విద్య సంబంధిత ఇబ్బందులు ఏమైనా ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. అనంతరం నంద్యాల పట్టణంలోని బొమ్మల సత్రం ప్రాంతంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్‌ను కూడా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి వంటగదిని పరిశీలించి పరిశుభ్రత, భోజన నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై వివరాలు అడిగి తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా తగిన సూచనలు జారీ చేశారు. పాఠశాలలలో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రమాణాలు అత్యంత ప్రాధాన్యతగా పేర్కొంటూ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.



# నంద్యాల నియోజకవర్గంలోని కౌలు రైతులకు గొప్ప శుభవార్త..

### కౌలు రైతుల పంటలకు కావలసిన యూరియాలను ఉచితంగా అందించనున్నారు గోళ్ళ రాజేష్..

నంద్యాల సిటీ బ్యూరో జనవరి 27 ( నంది పత్రిక ) రబి సీజన్ లో వేసుకునే పంటలలో భాగంగా కౌలు రైతుల కొరకు ఒక బస్తా యూరియా, ఒక బస్తా డి.ఏ.పి,ఒక బస్తా అమోనియా ను రైతుల అందించి వారిని ఆదుకునేందుకు బాధ్యతతో ముందుకు వచ్చారు మన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్.. ఎద్దు ఏడ్చిన పొలము.. రైతు ఏడ్చిన రాజ్యము బాగుపడదు అనేది పెద్దల సూక్తి.. మనకు ఆహారం అందిస్తూనే రైతులు అనేక ఎన్నో రకాలుగా సవాళ్లను ఎదుర్కొంటున్నందున వారు నిజమైన యోధులు..మానవ నాగరికత ఉనికికి రైతులు కీలకం. దేశ ఆర్థిక పురోగతికి రైతులు గణనీయమైన కృషి చేస్తారు. ఇప్పటికే నంద్యాల నియోజకవర్గంలోని పేద,మధ్య తరగతి ప్రజలకు,రైతులకు ఎన్నో రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆర్థికంగా ఆత్మస్థైర్యాన్నిస్తున్నారు.మరోవైపు నిరుద్యోగ విద్యార్థులకు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సాయం అందిస్తూ పేదల పెద్దన్నగా ముందుకు వెళ్తున్నారు మన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త గోళ్ళ రాజేష్. గడిచిన కొద్దిరోజుల క్రితం మోంథ తుఫాను వల్ల పంట నష్టపోయిన కౌలు రైతులకు ఒక్కొక్క కవులు రైతుకు మూడువేల రూపాయలు ప్రకారం ఆర్థిక సహాయం అందించి వారిలో తనవంతు సహాయంగా ఆత్మస్థైర్యం నింపారు గోళ్ళ రాజేష్. నేడు మరో అడుగు ముందుకేసి ఈ రబి సీజన్లో రైతులు వేసుకునే పంటలకు పంట దెబ్బ తినకుండా పంట మంచి రాబడి రావాలని సదుద్దేశంతో కౌలు రైతు కార్డు కలిగిన పేద,మధ్యతరగతి రైతులను ఆదుకోవాలని వారికి ఒక బస్తా యూరియా,ఒక బస్తా డి.ఏ.పి,ఒక బస్తా అమోనియా ఇచ్చి సహాయం చేయాలనే ఉద్దేశంతో ముందుకు వచ్చారు గొల్ల రాజేష్. కౌలు రైతు కార్డు కలిగిన నంద్యాల నియోజకవర్గ ప్రతి రైతన్న ఇందుకు అర్హుడు "జగత్ ధాత్రి" ఈ పథకం లబ్ధి కొరకు నంద్యాల నియోజకర్గం కౌలు రైతులు నంద్యాలలోని నూనెపల్లె కరెంట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న సాయి ఆనంద నిలయం కాంప్లెక్స్ నందు కల నాలుగో నెంబర్ షాపులో మీ కౌలు రైతు కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,ఓటరు కార్డు ను అందించి మీ పేరు నమోదు చేసుకోగలరు.

# ఘనంగా మధ్వ నవమి వేడుకలు



మంత్రాలయం, జనవరి 27, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో మంగళవారం మధ్వ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో మధ్వ నవమి సందర్భంగా మధ్వాచార్యుల పూర్వావతారమైన శ్రీ ఆంజనేయ స్వామికి విశేష పూజలు చేశారు. అనంతరం స్వర్ణ రథోత్సవంలో మధ్వాచార్యుల ప్రతిమను ఉంచి మఠం ప్రాకారంలో అశేష భక్తుల నడుమ వైభవంగా ఊరేగించారు. అంతకు ముందు గ్రామ దేవత మంచాలమ్మకు, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు భక్తులకు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. కార్యక్రమంలో మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాస్ రావు, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, వ్యాసరాజాచార్, కుర్ది జయతీర్థాచార్ తదితర మఠం అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఆదాయ లక్ష్యాలను వందశాతం అధిగమించాలి



### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల బ్యూరో, జనవరి 27(నంది పత్రిక):- జిల్లాలో ప్రధాన ఆదాయ వనరులైన ఎక్సైజ్, వాణిజ్య పన్నులు, మైనింగ్, రిజిస్ట్రేషన్, రవాణా శాఖలకు కేటాయించిన వార్షిక ఆదాయ లక్ష్యాలను వందశాతం సాధించడమే కాకుండా అధిగమించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆదాయ వనరుల పెంపుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని శాఖల వారీగా ఆదాయ సాధన పురోగతిని సమీక్షించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు ఎక్సైజ్, మైనింగ్, వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆదాయం సృష్టించే శాఖల్లో వనరుల సమర్థ వినియోగం, క్షేత్రస్థాయి పర్యవేక్షణ, లక్ష్య సాధనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటూ ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు. మైనింగ్ శాఖకు సవరించిన ఆర్థిక లక్ష్యం రూ.250.50 కోట్లుగా ఉండగా, డిసెంబర్ వరకు కేవలం రూ.178 కోట్లు మాత్రమే సాధించారని కలెక్టర్ తెలిపారు. మిగిలిన లక్ష్యాన్ని చేరుకునేందుకు మైనింగ్ శాఖ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో కృషి చేయాలని సూచించారు. వాణిజ్య పన్నుల శాఖలో గత ఏప్రిల్ నుండి జనవరి వరకు నిర్ణయించిన రూ.618.31 కోట్ల లక్ష్యానికి గాను రూ.496.02 కోట్లు మాత్రమే సాధించారని, ఇంకా సుమారు రూ.120 కోట్ల లక్ష్యం మిగిలి ఉన్నందున దానిని త్వరితగతిన సాధించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ విషయానికి వస్తే, రూ.202 కోట్ల లక్ష్యాన్ని మించి రూ.210 కోట్లు సాధించినట్లు అధికారులు కలెక్టర్‌కు నివేదించారు. మార్చి నెలాఖరుకు ఈ ఆదాయాన్ని రూ.230 కోట్లకు పెంచగలమని సబ్-రిజిస్ట్రార్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. రవాణా శాఖ ద్వారా 202526 ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ వరకు రూ.120.40 కోట్ల లక్ష్యానికి గాను రూ.88.42 కోట్లు మాత్రమే వసూలైనట్లు రవాణా శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన లక్ష్య సాధనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎక్సైజ్ శాఖకు కేటాయించిన రూ.1200 కోట్ల వార్షిక లక్ష్యాన్ని అధిగమించేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటూ రెవెన్యూ ఆదాయ శాఖల్లో వృద్ధి సాధించేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆదాయం తెచ్చిపెట్టే వనరులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ, లక్ష్య సాధనలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా కట్టుదిట్టంగా పనిచేయాలని స్పష్టం చేశారు.




# ఐదు గంటల పాటు జోగినపల్లి సంతోష్ రావు విచారణ

బీఆర్ఎస్ నాయకుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావును ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుదీర్ఘంగా విచారించింది. సిట్ విచారణ కొద్దిసేపటి కిందట ముగిసింది. సాయంత్రం మూడు గంటలకు ప్రారంభమైన విచారణ ఐదు గంటల పాటు కొనసాగింది. సిట్ అధికారులు సంతోష్ రావు వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ప్రభాకర్ రావు నియామకం నిర్ణయం ఎవరిదని ప్రశ్నించినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించి ఆధారాలను ముందుంచి సిట్ ఆయనను ప్రశ్నించినట్టు తెలుస్తోంది. ప్రభాకర్ రావుకు ఇంటెలిజెన్స్ చీఫ్, ఎస్ఐబీ చీఫ్ బాధ్యతలు అప్పగించడంలో నిర్ణయం, ఆదేశాలు ఎవరు ఇచ్చారనే అంశంపై సంతోష్ రావును సిట్ ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ఇదివరకే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావును విచారించిన విషయం విదితమే.

నంది పత్రిక
బుధవారం 28 - 01 -2026

# కుటుంబ సమగ్ర సమాచార సర్వే వేగవంతం చేయండి.





## కమిషనర్ ఎన్. మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో జనవరి 27 నంది పత్రిక** నగరంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పోస్టల్ కాలనీ నాల్గవ వార్డులో జరుగుతున్న కుటుంబ సమగ్ర సమాచార సర్వేని కమిషనర్ పరిశీలించారు. కుంటుంబం యొక్క వివరాలు ఏ విధంగా నమోదు చేస్తున్నారనే విధానాన్ని పరిశీలించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కుటుంబ సమగ్ర సమాచార సర్వేను గడువు లోపు పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి కుటుంబంలోని వారి యొక్క ఆర్థిక, సామాజిక, విద్య తదితర స్థితిగతులను సమగ్రంగా తెలుసుకోవాలని తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయం చేసుకుని ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వివరాలను సమగ్రంగా సేకరించి అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందులో ఎటువంటి అవకతవకలకు చోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణ వార్డులో హాజరు నమోదును పరిశీలించి, కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సూచించారు. కాలువల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించి, పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. కుటుంబ సమగ్ర సమాచార సర్వేకి వచ్చే మా స్వర్ణ వార్డు కార్యదర్శులకు సమాచారం అందించి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఆర్.ఐ.లు మోహన్, రఫీ, అడ్మిన్ సెక్రటరీ లు రుద్రపాణి, సురేష్, పలు విభాగాల కార్యదర్శులు, శానిటరీ సిబ్బంది ఉన్నారు.





# జిల్లాలో రవాణా శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో రవాణా శాఖ 'ఎ' గ్రేడ్ సాధించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, జనవరి 27(నంది పత్రిక):–** జిల్లాలో రవాణా శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ రాజకుమారి గణియా, రవాణా శాఖ ప్రజలకు అందించే సేవలపై డిటిసి, ఆర్టిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో రవాణా శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గతంలో పాద పద్ధతి ప్రకారం వాహన రిజిస్ట్రేషన్లు ఏజెంట్ల ద్వారా చేయించి వాహనదారుల నుంచి అధిక డబ్బులు వసూలు చేయరాదన్నారు. జిల్లాలో వివిధ వాహనాలకు సంబంధించిన ప్రతి ఒక్కటి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జరగాలన్నారు. రవాణా శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. కావున రవాణా శాఖ అధికారులు సిబ్బంది తమ పరిధిలో జరిగే వాహన రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం, వాహనాలకు ట్యాక్స్ విధించడం, లైసెన్సులు మంజూరు చేయడం,తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వాహనదారుల నుంచి చలానా కట్టించాలన్నారు. కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం వల్ల జిల్లా పర్ఫార్మెన్స్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు. రవాణా శాఖ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవాణా శాఖ పరిధిలో జరిగే పలు అంశాల గురించి ఆర్టీవోలకు కూలం కూషంగా వివరిస్తూ దిశ నిర్దేశం చేశారు.




# జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద చేపట్టిన పనులు వేగవంతం వేగవంతం చేయాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 27 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి మంగళవారం ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద జరుగుతున్న పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 10 మండలాలలో 144 పనులు మంజూరు కాగా ఇంతవరకు 27 పనులు మాత్రమే పూర్తయ్యాయని, 63 పనులు పురోగతిలో ఉన్నాయని, ఇంకను 54 పనులు ప్రారంభంచవలసి ఉందన్నారు. ఎస్సీ వర్గాల అభివృద్ధి, సమగ్ర గ్రామీణ వికాసమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కింద జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా వేగవంతం చేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం ఈ పథక ప్రధాన ఉద్దేశమన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం అన్నారు. ఇంకను ప్రారంభించని పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్డబ్ల్యూఎస్, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఎంపీడీవోలను ఆదేశించారు. ఈ గూగుల్ మీట్ లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఎన్ వి అరుణ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, తదితరలు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



**ఉండి: చీఫ్ బ్యూరో జనవరి 27, నంది పత్రిక** ఉండి మండలం చెరుకువాడ గ్రామంలో ఉన్న రామాంజనేయ రైస్ మిల్లును మంగళవారం జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మిల్లులో ఉన్న ధాన్యం నిల్వలను ~~ & దీ రిజిస్టర్ల నిల్వలతో సరి చూడగా తేడాలు లేనట్లుగా గుర్తించారు. అదేవిధంగా మిల్లు తనిఖీలు చేయుటకు ప్రత్యేకంగా తయారుచేసిన మొబైల్ అప్లికేషన్ ని కుడా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైస్ మిల్లుల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామన్నారు. అక్రమ నిల్వలు, తక్కువ తూకం వంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. ఈ తనిఖీలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, సరఫరాల జిల్లా మేనేజర్ ఎం.డి ఇబ్రహీం, ఏఎస్ఓ ఎం.రవిశంకర్, తహసిల్దార్ నాగార్జున. సి.ఎస్.డి.టి, తదితరులు ఉన్నారు.

# సమాజహితమే జర్నలిజం ధ్యేయం కావాలి..

### తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్

### వాస్తవాలను వెలికి తీయడంలో పాత్రికేయుల పాత్ర కీలకం- నంది పత్రిక క్యాలెండర్ ను, ఆవిష్కరించిన. చంద్రశేఖర్ నాయక్



**జూపాడు బంగ్లా జనవరి 27 ( నంది పత్రిక )** సమాజంలో జరుగుతున్న వివిధ పరిణామాలను పాత్రికేయులు ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి చేరవేస్తూ వ్యవస్థల మధ్య వారిదిగా పనిచేయాలని తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ పిలుపునిచ్చారు. తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం నంది పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ చంద్రశేఖర్ నాయక్ మాట్లాడుతూ నంది పత్రిక ప్రజా సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అక్షరమే ఆయుధముగా మలిసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న నంది పత్రిక సేవలు అభినందనీయమని అన్నారు. ప్రజలను చైతన్య వంతం చేయడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తనదైన పంథాను కొనసాగిస్తూ ప్రజల వెంట ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నాగన్న, జూనియర్ అసిస్టెంట్ ఉమాదేవి పాల్గొన్నారు.

# ఆరేడు గ్రామానిసందర్శించిన: జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

### జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి





**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 27 నంది పత్రిక** ఉండి మండలం ఆరేడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రీ సర్వే నోటీసులు అందాయా, లేదా ఎన్ని రోజులు ముందుగా నోటీసులు ఇచ్చారు, తదితర వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు సంతృప్తికరమైన సమాధానాలు ఇచ్చారు. గ్రౌండ్ ట్రూతింగ్ ఇంకా మెరుగు చేయడానికి రైతులు వ్యక్తిగత డేటాను గ్రౌండ్ ట్రూతింగ్ తో పాటు సేకరించాలని గ్రామ రెవెన్యూ అధికారిని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, ప్రైవేటు భూముల మధ్య సరిహద్దులను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూములు ఒక సెంటు కూడా తగ్గడానికి వీలు లేదన్నారు. ఈ సందర్భంలో జిల్లా సర్వే అధికారి కె.జాషువా, ఉండి తహసిల్దార్ నాగార్జున, మండల గ్రామ సర్వేయర్లు, తదితరులు ఉన్నారు

# జిల్లాలో యూనిఫైడ్ ఫామిలీ సర్వే పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి



**ఏలూరు, చీఫ్ బ్యూరో జనవరి, 27 : నంది పత్రిక** జిల్లాలో యూనిఫైడ్ ఫామిలీ సర్వే పనులు వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి మంగళవారం యూనిఫైడ్ ఫామిలీ సర్వే, సచివాలయాల పనితీరుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిలాల్లోని సచివాలయాలు పరిధిలోని ప్రతీ కుటుంబానికి సంబంధించి వివరాలను యూనిఫైడ్ ఫామిలీ సర్వే యాప్ లో పొందుపరచాలన్నారు. సచివాలయ సిబ్బంది వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వే పూర్తిచేయాలన్నారు. సర్వే పనులలో వెనుకబడిన మండలాలు, పురపాలక సంఘాలకు సంబంధించి సంబంధిత ఎంపిడిఓ లు, పురపాలక సంఘ కమిషనర్లు వారి పరిధిలోని సచివాలయ సిబ్బంది రోజూ వారీ లక్ష్యాలను సాధించేలా పర్యవేక్షించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రతీ రోజు ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలని, క్షేత్రస్థాయిలో సర్వే కి వెళ్లిన సమయంలో కూడా ఆన్లైన్ హాజరు వేయాలన్నారు. యూనిఫైడ్ ఫామిలీ సర్వే లక్ష్యాలను సాధించిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపిడిఓ లు, పురపాలక, నగరపాలక సంస్థల కమిషనర్లు పాల్గొన్నారు.

# కేసముద్రం తహశీల్దార్ ను సన్మానించిన మార్కెట్ చైర్మన్, రేషన్ డీలర్లు.



**కేసముద్రం, జనవరి 27(నంది పత్రిక):** కేసముద్రం మండల తహశీల్దార్ ను మంగళవారం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గొర్రె వెంకన్నల ఆధ్వర్యంలో వేర్వేరుగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని ప్రజలకు విధి నిర్వహణలో విశేష సేవలు అందిస్తూ, 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా కేసముద్రం తహశీల్దార్ వివేక్ 'ఉత్తమ తహశీల్దార్' అవార్డు అందుకున్నారు. కేసముద్రం లోని తహశీల్దార్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిటి ఎర్రయ్య, ఆర్ఐ మజీద్, ఆర్టీఏ సభ్యులు రావుల మురళి, రేషన్ డీలర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# నిరుద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెగ్యులర్ ఉద్యోగాల భర్తీకి చర్యలు ప్రారంభించింది. మొత్తం 7,673 రెగ్యులర్ పోస్టుల నియామకానికి అనుమతి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏపీఎస్ఆర్టీసీ కోరింది. ఈ మేరకు ఆర్టీసీ పాలకమండలి సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదన పంపింది. ఖాళీల్లో ప్రధానంగా 3,673 డ్రైవర్ పోస్టులు, 1,813 కండక్టర్ పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు డిపోలలో అవసరమైన మెకానిక్‌లు, శ్రామిక్‌లు, ఇతర సాంకేతిక విభాగాల ఉద్యోగాల భర్తీకి కూడా అనుమతి ఇవ్వాలని బోర్డు ప్రభుత్వాన్ని కోరింది. ఇదే సమావేశంలో కార్మికులకు సంబంధించి మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రస్తుతం ఆన్‌కాల్ డ్రైవర్లకు అందిస్తున్న రోజువారీ వేతనాన్ని రూ.800 నుంచి రూ.1,000కు పెంచాలని నిర్ణయించారు. అలాగే డబుల్ డ్యూటీ నిర్వహిస్తున్న కండక్టర్లకు చెల్లించే మొత్తాన్ని రూ.900కు పెంచేందుకు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయాలతో ఆర్టీసీ సేవలు మరింత మెరుగుపడతాయని, ఉద్యోగులపై పని భారం తగ్గుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# విజిబుల్ పోలీసింగ్ తో ప్రజల భద్రతకు భరోసా.



**కర్నూలు నంది పత్రిక......** విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశించారు.జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూల్ ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు.

**వాహనాల తనిఖీలు** అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు.

**సైబర్ నేరాలపై అవగాహన** ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు.

**రహదారి భద్రత నిబంధనలు** రహదారి భద్రతపై అవగాహన కల్పించడం , ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు.

**రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై చర్యలు** మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉద్యమించుదాం సిపిఎం



**జూపాడుబంగ్లా: జనవరి: 27 :(నంది పత్రిక)** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి మరో పోరాటానికి పేదలు కష్టజీవులు శ్రామికులు సిద్ధం కావాలని సిపిఎం మండల కన్వీనర్ ఎం. కర్ణ పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని పారుమంచాల, తంగడంచ, తర్తురు,గ్రామాలలో ఉపాధి కూలీల వద్ద పోస్టర్ విడుదల చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సిపిఎం మండల కన్వీనర్ ఎం కర్ణ మాట్లాడుతూ పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిదనితెలిపారు. ఉపాధి పనులకు నిధులు తగ్గిస్తూ అనేక రకాల ఆంక్షలు విధిస్తూ రెండు పూటల పని విధానాన్ని తీసుకొస్తూ, జి రామ్ జి పేరుతో పథకంగా మార్పులు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని రక్షించుకోవాలని జి.రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని ఇప్పటికే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను ఉపాధి శ్రామికులను కష్టజీవులను ఐక్యం చేసికార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎం. రంగస్వామి, ఎం. బాలరాజు, రాంబాబ, పుల్లయ్య, ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు

### ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 27, నంది పత్రిక** మంత్రి నారా లోకేష్ ప్రజల కోసం చేసిన పాదయాత్ర నేటికి మూడు సంవత్సరాలు పూర్తి అయిందని, 226 రోజుల పాదయాత్ర, 3132 కిలోమీటర్లు, 97 నియోజకవర్గాలలో చేయగా అందులో 90 నియోజకవర్గాలలో గెలవడం అనేది వైసీపీ నాయకులు ఓర్వలేకపోయారనీ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం స్థానిక తమ కార్యాలయం లో ఆమె మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర మొదలు పెట్టాక మధ్యలోనే వదిలేస్తాడనీ, ఎక్కడ పాదయాత్ర చేస్తాడు అంటూ వైసీపీ నాయకులు ట్రోల్ చేయడం జరిగిందని, అవన్నీ పక్కనపెట్టి ప్రజల కోసం ఆయన ఎండను, వర్షాన్ని తట్టుకొని రాయలసీమ, నంద్యాల, కర్నూల్ జిల్లా లలో 123 రోజుల పాటు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు. నంద్యాలలో సీఎం చంద్రబాబు నాయుడును అనవసరంగా అరెస్టు చేసి టిడిపి నాయకులను ఎంతో ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని అందువలననే వైసీపీకి 11 సీట్లు పరిమితం అయ్యాయని విమర్శించారు. అలాగే శ్రీ కృష్ణదేవరాయల జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ తాలూకాలో మూడు మండలాల్లో కాపు సామాజిక వర్గానికి సంబంధించి మూడు భవనాల నిర్మాణానికి సంబంధించి సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తానని ఆమె తెలేపారు.

# మా పొలాన్ని మాకు ఇప్పించండి



**కర్నూలు నంది పత్రిక.....** మా పొలాన్ని మాకు ఇప్పించాలని ఎస్సీ కులానికి చెందిన ఇమ్మానుయేలు కలెక్టరేట్ ముందర గాంధీ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వివరాల్లోకి వెళితే సర్వేనెంబర్ 687/2 ఏ 1వి అనే సర్వే నెంబరు లోని భూమి 1947 నుండి వంశపార్య పర్యంగా రిజిస్టర్ అయినదని అన్నారు. 135/ 1960 డాక్యుమెంట్ నెంబర్ గల మరియు 963 / 1970 మరియు 74 44/ 1985 లో రిజిస్ట్రేషన్ అయి ఉంది మా పొలంలో మేము ఉంటుండగా పెద్ద స్వామి అనే వ్యక్తి 2004లో ఫేక్ రిజిస్టర్ చేసుకుని మా పై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కోర్టుకు వెళ్లగా పెద్ద స్వామి కోర్టు ఓడిపోయారు. మాపై ఆయన కుమారుడు మహేంద్ర మరియు కొందరు మీడియా మిత్రులు మీడియాని చెప్పుకొని మమ్ములను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీని మీద కేసులు అయ్యాయి మీరు చట్ట ప్రకారం రాకుండా దౌర్జన్యం దౌర్జన్యంగా మాపై వస్తున్నారని వారు తెలియజేశారు. మహమ్మద్ ఖాన్ మరియు మహబూబ్ ఖాన్ పేర్లు చెబుతున్నారు ఈ భూమిలో వారికి ఎటువంటి సంబంధం లేదు కేవలం ఆఫీసర్లు మరియు పోలీస్ సిబ్బంది మాకు న్యాయం చేయగలరని కోరుచున్నాము.

# పిజిఆర్ఎస్ , రెవిన్యూ క్లినిక్స్ లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి



**కర్నూలు , నంది పత్రిక.....** పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్స్ ల లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళ వారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ డి ఓ లు , తహసీల్దారులు, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి రెవిన్యూ క్లినిక్ , పి జి ఆర్ ఎస్ , ఐ వి ఆర్ ఎస్ ,మ్యూటేషన్స్ , ఇతరులు , క్యాస్ట్ సుమోటో ,పి పి బి మరియు రీసర్వే ల పై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తహసీల్దారులు వచ్చిన అర్జీ ల ను పరిశీలించుకొని త్వరగా సమస్యను పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. 22 ఏ, చుక్కల భూముల సమస్యలు ఆర్ డి ఓ ద్వారా ఆర్డర్ ఇచ్చిన తరువాత మాత్రమే క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ , ల్యాండ్ కంపెన్సెషన్ , అసైన్మెంట్ , ఎక్స్టెంట్ వెరియేషన్ అవి మళ్ళీ తిరిగి ఓపెన్ కాకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ బుక్ పంపిణి, ఈ కే వై సి ల పై సమీక్ష చేస్తామని, పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. క్యాస్ట్ సుమోటో కేసులలో మైగ్రేటెడ్,చనిపోయిన,అందుబాటులో లేనివారి కేసులను వెంటనే పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. రీ సర్వే లో ఎక్స్టెంట్ వెరియేషన్ లేకుండా ఉండాలని సర్వే లో సమస్యలు ఉండరాదని జె సి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ డి సి నాగప్రసూన, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, ప్రకాష్ బాబు , ఎడి సర్వే మునికన్నన్ , వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని , పత్తికొండ , కర్నూలు ఆర్డీవోలు అజయ్ కుమార్ , భరత్ నాయక్ , సందీప్ కుమార్ , తాహసిల్దార్లు మరియు మండల సర్వేయర్లు పాల్గొన్నారు పాల్గొన్నారు

# శిరివెళ్ల మోడల్ స్కూల్ లో పండగలా ఘనంగా 12 వ వార్షికోత్సవ వేడుకలు..




**శిరివెళ్ల(నంది పత్రిక)** శిరివెళ్ల మోడల్ స్కూల్లో పండగలా ఘనంగా 12వ వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ ఇస్రాత్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకలకు ఎంఈఓ నాగార్జున రెడ్డి, మాజీ జెడ్పిటిసి యామ గుర్రప్ప ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ వేడుకల్లో విద్యాసంస్థల నిర్వహకులు మాట్లాడుతూ విద్యతోపాటు సాంస్కృత కార్యక్రమాలు విద్యార్థుల సర్వతోముఖభివృద్ధికి దోహద పడతాయని తెలిపారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ మీ తల్లిదండ్రుల కష్టాన్ని మీరు గమనించి జీవితంలో మంచి స్థాయికి ఎదిగి, వారిని సంతోష పెట్టాలని ఆ దిశగా లక్ష్యాన్ని ఏర్పరుచుకోవాలని వారు కోరారు. విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, స్కిట్స్ అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో యామ గుర్రప్ప మాజీ జెడ్పిటిసి, కొండబోయిన బాలచంద్రుడు, డాక్టర్ ముకేశ్ సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు.

# ఆక్వా సాగు రైతులు తమ భూములను తప్పనిసరిగా అప్సడా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.

### జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 27 నంది పత్రిక** కాళ్ల మండలం దొడ్డనపూడి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో సచివాలయ సిబ్బందికి, రైతులకు అప్సడా రిజిస్ట్రేషన్ ప్రక్రియపై జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆక్వా రైతులు తప్పనిసరిగా తమ భూములను అప్సడలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఆక్వా చెరువుల నిర్వహణ పారదర్శకంగా ఉండేందుకు, పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల హక్కుల రక్షణ లక్ష్యంగా రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ద్వారా చెరువుల విస్తీర్ణం, భూమి వినియోగం, అనుమతులు స్పష్టంగా నమోదు అవుతాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ లేని చెరువులకు విద్యుత్, ఇతర ప్రభుత్వ సేవలు అందించబడవని స్పష్టం చేశారు. ఆక్వా రైతులు, చెరువుల యజమానులు నిర్దేశిత గడువులో అప్సడ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. దొడ్డనపూడి గ్రామంలో 2,555 ఎకరాల ఆక్వా చెరువులు ఉండగా 584 ఎకరాలు మాత్రమే అప్సడాలో నమోదు జరిగిందని, మిగిలిన రైతులు కూడా అప్సడాలో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా సచివాలయ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆర్ వి ఎస్ వి ప్రసాద్, ఎఫ్ డి ఓ ఇందిరా ప్రియదర్శిని, సచివాలయ కార్యదర్శి, వీఆర్వో, సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలనంటిన బంగారం, వెండి ధరలు... ఆల్ టైమ్ రికార్డ్!

దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు మంగళవారం సరికొత్త చరిత్ర సృష్టించాయి. మునుపెన్నడూ లేని విధంగా జీవితకాల గరిష్ఠ స్థాయికి చేరి, మదుపరులను, వినియోగదారులను ఆశ్చర్యపరిచాయి. మంగళవారం ట్రేడింగ్‌లో 10 గ్రాముల బంగారం ధర రూ. 1.66 లక్షలకు చేరగా, కిలో వెండి ధర ఏకంగా రూ. 3.7 లక్షలు పలికింది.

# శ్రీ మఠంలో సీఆర్పీఎఫ్ అడిషనల్ డిజిపి బసవరాజు ముట్టిగి

**మంత్రాలయం , జనవరి 27, :-** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం సీఆర్పీఎఫ్ అడిషనల్ డిజిపి బసవరాజు ముట్టిగి మంగళవారం సాయంత్రం మంత్రాలయం కు వచ్చారు. వీరికి మఠం అధికారులు స్వాగతం పలికారు. వారు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని , పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం కప్పి , ఫల మంత్రాక్షితలు , రాఘవేంద్రస్వామి మెమోంటో ఇచ్చి ఆశీర్వదించారు. వారికి వెంట మఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు , సహయ మేనేజర్ ఐపి నరసింహ స్వామి , మంత్రాలయం సిఐ రామాంజులు , ఎస్ఐ మల్లికార్జున , మఠం అధికారులు పాల్గొన్నారు.

# ఏఆర్ అడిషనల్ ఎస్పీ కి విశిష్ట సేవా పతకం.

### ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ను శాలువ, పూల మాలతో సన్మానించి అభినందనలు తెలిపిన ...



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు జిల్లా పోలీసు శాఖకు చెందిన ఏఆర్ అడిషనల్ ఎస్పీ సింగాల కృష్ణమోహన్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక పోలీసు మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ (ఎంఎస్ఎం) అవార్డు లభించింది.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన పోలీసు అధికారులకు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది.విశిష్ట సేవా పథకం పొందిన సందర్భంగా మంగళవారం ఆర్ముడు రిజర్వుడు హెడ్ క్వార్టర్ లో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ని ఎఆర్ డిఎస్పీ ప్రసాద్, ఆర్ ఐలు నారాయణ, జావేద్, పోతలరాజు, ఆర్ ఎస్సైలు కలిసి శాలువ పూలమాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి , అభినందనలు తెలియజేశారు.ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ 1992లో పోలీసు శాఖలో ఆర్ ఎస్ ఐ గా చేరారు. 2009 వరదల సమయంలో విశేష సేవలందించారు. పలు సేవాపతకాలు, డీజిపి మెడల్, ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

## ఇది ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన కూరగాయ బొంత, లేదా బోడకాకర.



మంత్రాలయం జనవరి28 (నంది దినపత్రిక ప్రతినిధి) ప్రయోజనాలను తెలుసుకోండి కూరగాయల వినియోగం మనిషి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇందులో అనేక రకాల విటమిన్లు, మరియు మినరల్సు ంటాయి, ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా మరియు శక్తినిస్తాయి.దీంతో అనేక రకాల సమస్యలు దూరమై మనిషి శరీరం శక్తివంతంగా ఉంటుంది.నేషనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ ఇన్ఫర్మేషన్ ప్రకారం, బొంత కాకర లేదా బోడ కాకరలో అనేక రకాల విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో కాల్షియం, ప్రోటీన్లు, ఫైబర్, కార్బోహైడ్రేట్లు, పొటాషియం, సోడియం పుష్కలంగా ఉన్నాయి. అదే సమయంలో, విటమిన్ బి1, బి2, బి3, బి5, బి6, బి9, బి12, విటమిన్-ఈ, విటమిన్ సి, విటమిన్ డి2 మరియు మెగ్నీషియం, విటమిన్ హెచ్, విటమిన్ కే, కాపర్ ఇందులో పుష్కలంగా లభిస్తాయి. ఇది శరీరాన్ని ఆరోగ్యంగా మరియు శక్తి వంతంగా చేస్తుంది.అందువల్ల ఈకూరగాయ శక్తివంత మైనదిగా పరిగణించ బడుతుంది.బొంతకాకర లేదా బోడకాకర వల్ల కలిగే ప్రయోజనాలు?1)ఇది తలనొప్పి, దగ్గు మరియు చెవి నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తుంది. 2)ఇది జుట్టు రాలడం మరియు కడుపు ఇన్ఫెక్షన్ నుండి గొప్ప ఉపశమనాన్ని అందిస్తుంది.3)ఇది పైల్స్ మరియు జాండిస్ వంటి వ్యాధులను కూడా నయం చేస్తుంది. 4)ఇది మధు మేహాన్ని నయం చేస్తుంది మరియు శరీరంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. 5)ఇది రక్తపోటు మరియు క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి శరీరానికి రక్షణను అందిస్తుంది.

# మేడారం వచ్చే భక్తుల కోసం రూట్ మ్యాప్

### వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం పోలీసుల గైడ్

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పోలీసులు ప్రత్యేక ర్యూట్ మ్యాప్‌ను రూపొందించారు. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, జనగామ, వరంగల్ నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు వరంగల్ మీదుగా ములుగు, పస్రా, వెంగళాపూర్, నార్లాపూర్ మీదుగా మేడారంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. వీరు తిరుగు ప్రయాణం నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక మహారాష్ట్ర, కాళేశ్వరం, భూపాలపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, ఆదిలాబాద్, కరీంనగర్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు కమలాపూర్ క్రాస్ వద్ద నుంచి రాంపూర్, గొల్లబుద్దారం, బయ్యక్కపేట, నార్లాపూర్ మీదుగా మేడారం సమీపంలోని ఊరట్టం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వరకు చేరుకోవాలి. వీరు తిరిగి అదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి మీదుగా ఊరట్టం పార్కింగ్ స్థలాలకు అనుమతించనున్నారు. వీరు తిరిగి ఇదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇక వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మేడారం వచ్చేందుకు తాడ్వాయి రూట్‌ను పోలీసులు ప్రత్యేకంగా కేటాయించారు. వీరు తిరిగి అదే దారిలో వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేపట్టారు.

## వ్యాధులు తలెత్తే ప్రదేశాలు. వ్యాధులు నయమయ్యే ప్రదేశాలు.



మంత్రాలయం జనవరి27 (నందిదినపత్రిక ప్రతినిధి) వ్యాధులు తలెత్తే ప్రదేశాలు ఇక్కడ. 1)రసాయన వ్యవసాయంలో పండించే ఆహారాలు..2)టీ, 3)కాఫీ, 4)తెల్లచక్కెర. 5)తెల్ల చక్కెరతో చేసిన స్వీట్లు, 6)పాలప్యాకెట్. 7)పెరుగు ప్యాకెట్, 8)నెయ్యి, బాటిల్,

9)ఆవుపాలు, 10)పాల ఉత్పత్తులు,11)పొడి ఉప్పు, 12)అయోడైజ్డ్ ఉప్పు, 13)అన్ని శుద్ధిచేసిన నూనె, 14ఊబ్రాయిలర్ చికెన్, 15)బ్రాయిలర్ కోడిగుడ్డు, 16)తొక్కతీసిన బియ్యం,

17)కుక్కర్ రైస్, 18)బిల్డర్స్ వాటర్,19)మరిగించిన నీరు 20)మినరల్ వాటర్

21)ఆర్వో నీరు, 22)వంట కోసం అల్యూమినియం పాత్రలు, 23)నాన్ స్టిక్ పాత్రలు. 24)మైక్రోవేవ్ ఓవెన్ 25)ఎలక్ట్రిక్ స్టవ్. 26)పోషక పానీయాలు, 27)సబ్బు, 28)షాంపూ,29)టూత్‌పేస్ట్, 30) ఫోమ్ బెడ్ మరియు సీటు.31)శీతల పానీయాలు, 32)జ్యూస్ క్రీమ్‌లు,33)అన్ని మైదా ఉత్పత్తులు,34)బేకరీ ఉత్పత్తులు.35)చాక్లెట్, 36)బ్రాండెడ్ సుగంధ ద్రవ్యాలు. 37)రసాయన దోమల నివారిణి, 38)ఏసి, 39)వెంటిలేషన్ మరియు. వెలుతురు లేనిఇల్లు. 40)బిస్కెట్లు, 41,అంతర్జాతీయ చిప్స్. 42)ధూమపానం,43)మద్యపానం. 44)వేడి నీటిలో. స్నానం చేయడం,45)తలకు కట్టండి, 46)ఫాస్ట్ ఫుడ్స్ 47)రిఫ్రిజిరేటర్‌లో ఉంచిన అన్ని ఆహార పదార్థాలు, 48) రుచిగల గమ్, పొగాకు ఉత్పత్తులు. 49)ఇంగ్లీష్ మందులు,50)అల్లోపతి వైద్యం మరియు టీకాలు, 51)శారీరకశ్రమ లేకపోవడం, 52)ఆకలి లేకుండా తినడం 53)తొందరపడి తినడం, 54)నమలకుండా తినడం, 55)మధ్యలో తాగునీరు, 56)నూనె తీసినమిరియాలు, మరియు జీలకర్ర వంటి సుగంధ ద్రవ్యాలు. 57) 6గంటల కంటే ఎక్కువకాలం నిల్వ ఉంచిన మాంసం, 58)అజ్ఞానం,59)పర్యావరణ కాలుష్యం, 60)అన్నింటికంటే ముఖ్యంగా మీమనస్సు పైన పేర్కొన్న తప్పుడు ఆహారం మరియు జీవనశైలి వల్ల వ్యాధులు వస్తాయి. జీవించడానికి ఏకైక మార్గం ప్రకృతికి తిరిగి రావడం మాత్రమే. రోగనివారణ ప్రదేశాలు! ఇక్కడ1)సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులు, 2)హెర్బల్ టీ, 3)తీపి మరియు పుల్లని కాఫీ, 4)పనంగారుపట్టి, 5)పనంగ్కల్కండు,6)బెల్లం, 7)చెరకు చక్కెర, 8)ఇందులో తయారు చేసిన స్వీట్లు, 9)దేశీయ ఆవుపాలు, 10)గ్రామీణ ఆవుపెరుగు, 11)గ్రామీణ ఆవునెయ్యి, 12)స్థానిక పాల ఉత్పత్తులు, 13)హిందూమతం,14)రాతి ఉప్పు, 15)చెక్క గిన్నెలో కదిలించిన నూనెలు 16)కంట్రీ చికెన్,17)దేశి కోడి గుడ్డు. 18)పొట్టు తీయని బియ్యం, 19)ఉడికించిన బియ్యం. 20)మట్టికుండలో పోసిన నీరు.21)పచ్చని నీరు, 22)ట్రిపుల్ ప్యూరిఫికేషన్ పాట్ వాటర్, 23)వర్షపునీరు, 24)వంట కోసంమట్టిపాత్రలు, 25)ఇనుప పాత్రలు, 26)కట్టెల పొయ్యి, 27)బయోగ్యాస్ స్టవ్, 28)పోషక మిశ్రమం, 29)బాత్ పౌడర్, 30)లవంగాల పొడి, 31)సహజ టూత్పౌడర్, 32)చౌకైన కాటన్ బెడ్ మరియు కుర్చీ, 33)కుక్క 34)పండ్ల రసాలు, 35)గ్రామీణ ఆవుపాలు, పండ్ల ఐస్ క్రీములు, 36)ధాన్యాలు, బియ్యం స్నాక్స్, 37)బ్లాక్‌బెర్రీస్‌తో చేసిన చాక్లెట్, 38)ఇంట్లో తయారుచేసిన రుబ్బిన సుగంధ ద్రవ్యాలు,39)సహజ దోమల నివారిణి,40)ఇంట్లో చెట్లు,మొక్కలు, తీగలు, 41)వెంటిలేషన్ మరియు వెలుతురు ఉన్న ఇల్లు, 42)మన దేశ చిప్స్, 43)పనంగల్, పతానీర్, తెన్నాంగల్, ఇలానేర్, 44)చల్లని నీటితో స్నానం చేయడం, 45)సహజ జుట్టు రంగు. 46)మన దేశపు స్నాక్స్, 47)క్లేపాట్ కూలర్, 48)ఆకుపచ్చ గింజలు. 49)సాంప్రదాయ మందులు 50)శారీరక శ్రమ.51)ఆకలిగా ఉన్నప్పుడు తినడం. 52,నెమ్మదిగా తినడం మరియు రుచి చూడటం. 53)లాలాజలంతో నమలడం మరియు తినడం. 54)గాఢ మైన, ప్రశాంతమైన నిద్ర. 55)మధ్యలో నీరుతాగరాదు. 56)శుద్ధి చేయని సుగంధ ద్రవ్యాలు. 57)మరణించిన 6 గంటలలోపు మాంసం వండుకుని తినాలి. 58జ్ఞానం, 59పర్యావరణ పరిశుభ్రత 60.మీమనశ్శాంతి అన్నింటికంటే గొప్పది.

# మేడారం.. ఓ మహా జనజాతర !



తెలంగాణలో జాతరలకు ప్రత్యేక స్థానం ఉంది. చిన్నాచితకా జాతర్లను ప్రతీ గ్రామంలోనూ..ఆయా ప్రాంతాల్లోనూ చూస్తుంటాం. జాతరలో అనేక రకాల దేవతలను స్మరించుకుంటుంటారు. ఒక్కో జాతర ఒక్కో లక్ష్యంగా సాగుతుంది. స్థానిక దేవతులకు మొక్కులు చెల్లించుకునే జాతరలు ఈ ప్రాంతంలో కోకొల్లు. కొమురవెల్లి, కొత్తకొండ.. కొండపోచమ్మ...ఇలా అనేక జాతరలు ప్రసిద్ధి చెందాయి. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అనేక జాతరలు సాగుతుంటాయి. అయితే ఇవన్నీ ఒక ఎత్తయితే..మేడారం జాతర మరో ఎత్తు. కేవలం గిరిజన సంప్రదాయాలకే పరిమతమైన ఈ జాతర ఇప్పుడు సర్వజనావళి ఆమోదంగా మారింది. ఇక్కడి సమ్మక్క-సారలమ్మకు మొక్కులు చెల్లించుకోవడం కోసం గిరిజనేతులరే ఎక్కువగా వస్తున్నారు. గద్దెలను దర్శించుకోవడం, బంగారం సమర్పించుకోవడం.. మొక్కులు చెల్లించుకోవడం వంటివన్నీ గిరిజన సంప్రదాయంలో సాగినా...అందరినీ ఆకట్టుకునే, ఆకర్శించే జారతగా మేడారం మారింది. అలాగే జాతర నాలుగు రోజులు కోట్ల రూపాయల వ్యాపారం కూడా సాగుతుంది. సామాన్య వ్యాపారులకు ఇక్కడ బతుకు సాగుతుంది. మొత్తంగా మేడారం... జనజాతరకు రంగం సిద్దం అయ్యింది. రెండేళ్ల కోమారు జరిగే జాతర కోసం ప్రజలు కళ్లల్లో వత్తులు వేసుకుని చూస్తుంటారు. అమ్మవార్లను దర్శించుకోవడం ఆయనవాయితీగా పెట్టుకున్నవారికి మేడారం జాతర ఓ మహాపండగ. కుటుంబాలతో కలసి అమ్మవారి గద్దెలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకోవడం..తృప్తిగా ఇంటికి రావడంతో మనసు పులకించి పోతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ మారుమూల గ్రామం మేడారం ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా తలెత్తుకుని చూసేలా సిద్దం అయ్యింది.

నిజానికి మేడారం పేరులోనే ఒక మహత్తు ఉందేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఈ పేరు చెప్పగానే గిరిజనులు సహా, ఇక్కడికి వచ్చే భక్తులు పులకించి పోతారు. కొత్త చైతన్యం కానవస్తుంది. అమ్మవారిని దర్శించుకోగానే సరికొత్త జీవితంలోకి అడుగు పెడుతుంటారు. అంతా అమ్మదయ అన్న ధీమాతో జీవనాయనం సాగిస్తుంటారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతర నిర్వహణ జిల్లా పాలనా యంత్రాంగానికి ఒక పెద్ద సవాల్ లాంటిదే. అయితే వారు కూడా అలవోకగా ఈ జారతను నిర్వహిస్తుంటారు. అందుకు అమ్మదయ కూడా కారణం కావచ్చు. దాదాపు కోటి మందికి పైగా గిరిజనులు, గిరిజనేతరులు హాజరయ్యే ఈ జాతర గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలను ఇప్పటికీ పాటిస్తూ ప్రత్యేకంగా నిలిచింది. ఒక అటవీ కుగ్రామంలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్న ప్రాంతంలో జరిగే ఈ జాతరను గిరిజన కుంభమేళాగా అభివర్ణిస్తారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తజన కోటి ఏయేటికాయేడు పెరుగుతందే తప్ప తగ్గడం లేదు. కేవలం ఆ తల్లుల దర్శనం చేసుకుంటే చాలు తమ కష్టాలు మాయం అవుతాయన్న భరోసాతో భక్తులు వస్తుంటారు.అందుకే ఏటేటా భక్తుల రాక పెరుగుతోంది. ఎంతోమంది ఎడ్ల బండ్లలో మేడారానికి వచ్చి కనీసం మూడు రోజులు బస చేస్తారు. ఇక్కడే వంటావార్పు చేసుకుని తమ జీవితం ధన్యమయ్యిందని భావిస్తారు. మతాలు, దేశాలు, పద్ధతులు వేరైనా సరే జాతరలు సహజంగా జరిగేవే. కానీ, ఏ జాతరకూ లేని ప్రత్యేకతలు, ఏ జాతరలోనూ కనిపించని విశిష్టతలు మేడారంలో కనిపిస్తాయి. గలగల పారే సంపంగివాగులో పుణ్యస్నానాలు చేసే కుంభమేళా లాంటి దృశ్యాలు ఇక్కడా కనిపిస్తాయి. గణగణ మోగే గంటలు హిందూ దేవాలయాల వాతావరణాన్ని ప్రతిధ్వనిస్తాయి. కొండకోనల మధ్య జనసందోహం శబరిమలను తలపిస్తుంది. తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించే మరో తిరుమల ప్రత్యక్ష మవుతుంది. ఈ జాతర కేవలం కోయల సంప్రదాయాలను గౌరవించడం, గుర్తించడం వరకు మాత్రమే పరిమితం కాదు. నమ్మిన జనం కోసం ప్రాణమైనా ఇవ్వాలనే ఓ సందేశం కూడా అంతర్లీనంగా ఉంటుంది. యుద్ధంలో గెలిచిన కాకతీయులు సామ్రాజ్యాన్ని విస్తరించుకుని చక్రవర్తులయ్యారు. పోరాటం చేసిన మేడరాజులు మాత్రం దేవుళ్లు అయ్యారు. అయితే ఇక్కడికి వచ్చే వారెవ్వరూ గత చరిత్రలోకి వెళ్లరు. అమమవార్లపై ఉన్న నమ్మకంతో మొక్కులు చెల్లించుకుంటారు. మళ్లీమళ్లీ వస్తామని మొక్కుకుంటారు. మేడారం మహా జాతరకు అందుకే భక్తులు పోటెత్తుతారు. సమ్మక్క, సారలమ్మ దర్శనం కోసం లక్షలాదిగా తరలివస్తుంటారు. వరాలిచ్చే దేవతలుగా వెలుగొందుతున్న తల్లులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర పరిసరాలు కిక్కిరిసిపోయిన, దర్శనం అవుతుందా కాదా అన్న సందేహం లేకుండా ముందుకు సాగుతుంటారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి రహదారుల వెంట చెట్లకింద భక్తులు విడిది చేయడం ఆనవాయితీ. ప్రకృతి ఒడిలో వంటలు చేసుకొని విందుభోజనాలు చేస్తూ ఇళ్లకు తిరుగు ప్రయాణమవుతుంటారు. గుడిలో దేవుడు..పూజారి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పొర్లు దండాలు వంటివన్నీ ఏవీ లేని ఈ జాతర తెలంగాణ జాతరల్లో ప్రత్యేకంగా నిలిచిపోతుంది. కోటానుకోట్ల మందికి ఆర్థ్య దైవంగా సమ్మకక్క-సారలమల్మ జాతర నాలుగు రోజులు రంజుగా సాగనుంది.



## మరీచి అని విష్ణుసహస్ర నామాలలో ఒక అద్భుత నామమని భాష్యం చెప్పారు ఆదిశంకరులు.

మంత్రాలయం జనవరి27 (నందిదినపత్రిక ప్రతినిధి) విష్ణువుని పవిత్రాణాంచ పవిత్రం, మంగళానాంచ మంగళం అని పూజిస్తాం. ఆయన అన్నింటిలోనూ ఉత్కృష్టులే.విష్ణువు నామాలుఅన్నీ ప్రత్యక్ష నారాయణుడు సూర్యునికి అన్వయిస్తారు.అమ్మవారితో సహా దేవీ దేవతలను అందరినీ సూర్య మండలాంతర్వర్తునులుగా పూజిస్తాం. సకలదేవతా స్వరూపులు సూర్యుడు.జ్యోతిషం రవి భ.గీత 10:21. ప్రకాశవంతులలో సూర్యుడు అన్నారు పరమాత్మ గీతలో. సూర్యుడు విష్ణువు తేజోరూపం. శుభమస్తు.

## కిచెన్‌లో వంటఎలా తయారు చేస్తున్నారో చూస్తే అవాక్కవడం ఖాయం.

మంత్రాలయం జనవరి27 (నందిదినపత్రిక ప్రతినిధి) సోషల్ మీడియాలో ఓ వీడియో తెగవైరలౌతోంది. ఓవ్యక్తి తన ఇంట్లో వంట మనిషి అవసరం లేకుండా విచిత్రమైన ఏర్పాట్లు చేసుకున్నాడు. కిచెన్‌లో తానుఅడుగు కూడా పెట్ట కుండా వంట పూర్తయ్యేలా ప్లాన్ చేశాడు. ఇంతకీ ఎలాంటి ఏర్పాట్లు చేశాడో చూస్తే. అంతా అవాక్కు అవాల్సిందే. టెక్నాలజీ రంగం రోజురోజుకూ కొత్త పుంతలు తొక్కుతోంది. పదిమంది చేయాల్సిన పనిని చిన్నచిన్న యంత్రాలు చేసేస్తున్నాయి. దీంతో చాలా రంగాల్లో పెద్ద పెద్ద పనులు కూడా ఎంతో సులభంగాజరిగిపోతున్నాయిఅయితే కొందరు యంత్రాలతో చిత్రవిచిత్రమైన పనులను చేయడం చూస్తుంటాం. తాజాగా, ఇలాంటి ఓవిచిత్ర యంత్రానికి సంబంధించిన వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. కిచెన్‌లో వంట చేసేందుకు యంత్రాన్ని ఏర్పాటు చేయడం చూసి నెటిజన్లుఅవాక్కవుతున్నారు.సోషల్ మీడియాలో వీడియో తెగ వైరల్ అవుతోంది. ఓవ్యక్తి తన ఇంట్లో వంట మనిషి అవసరం లేకుండావిచిత్రమైన ఏర్పాట్లు చేసుకున్నాడు. కిచెన్‌లో తాను అడుగు కూడా పెట్టకుండా వంట పూర్తయ్యేలా ప్లాన్ చేశాడు. అన్ని పనులకూ యంత్రాలను ఉపయోగిస్తున్నప్పుడు. వంట కోసం ఎందుకు ఉపయోగించ కూడదు అనుకున్నాడో ఏమో గానీ చివరకు యంత్రమే వంట చేసేలా సిద్ధం చేశాడు. గ్లాస్ స్టవ్‌పై ఉన్న పాన్‌లో పైనుంచి కూరగాయలు వేయడం, అటూ ఇటూ తిప్పడం దగ్గర నుంచి మొత్తం కూర పూర్తయ్యే వరకూ యంత్రాలతోనే పూర్తి చేసేలా ఏర్పాట్లు చేశాడు. ఇలా మిషిన్‌ను ఆన్ చేయగానే వంటమొత్తం అదే చేసేస్తోంది. ఈవీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. అరే ఈ ఐడియాలో ఏదో బాగుందే అంటూ కొందరు, ఎలా వస్తాయో ఇలాంటి ఐడియాలు అంటూ మరి కొందరు, ఫన్నీ ఫన్నీ ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు.

# మేడారంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్

### పలు రూట్లలో రహదారుల విస్తరణ

### ట్రాఫిక్ నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్దీరణకు పెద్దపీట

మేడారం జాతరకు లక్షలాది వాహనాల్లో తరలివస్తుండటంతో ట్రాఫిక్ నియంత్రణ సవాల్‌గానే ఉంటుంది. ఈ సమస్యను తగ్గించేందుకు ఈసారి మేడారానికి సమీపంలోని రోడ్లు.. వంతెనల విస్తరణకు ప్రాధాన్యమిచ్చారు. రూ.100 కోట్లు వెచ్చించి జాతీయ రహదారులు, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో 39 ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. 10 రోడ్లు, మూడు కల్వర్టులను కొత్తగా నిర్మించారు. వాహనదారులకు ప్రయాణ సౌలభ్యం ఏర్పడనుంది. క్యూలైన్లలో తోపులాటకు ఆస్కారం లేకుండా వెడల్పుగా శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యం, గద్దెల దర్శనం సందర్భంలో తోపులాట నివారణ, రద్దీ సందర్భాల్లో చోరీల కట్టడి అంశాలపై పోలీసుశాఖ భారీ కసరత్తు చేసింది. ట్రాఫిక్ నియంత్రణకు రూట్ మ్యాప్‌లను సిద్ధం చేసింది. 33 చోట్ల దాదాపు 1500 ఎకరాల్లో మూడు లక్షల వాహనాలు నిలిపేలా పార్కింగ్ స్థలాలను సిద్ధం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను వినియోగిస్తూ యాప్ ద్వారా ట్రాఫిక్ చిక్కులు, దర్శన సమయాల్లో రద్దీని నియంత్రించే చర్యలు చేపట్టనున్నారు. తప్పిపోయే అవకాశం ఉన్న పిల్లలు, వృద్ధులకు క్యూఆర్ కోడ్ ద్వారా జీపీఆర్ఎస్‌ను అనుసంధానం చేసి ఇట్టే గుర్తించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చారు. సీసీ కెమెరాలు..ఫేస్ రికగ్నేషన్ సాఫ్ట్‌వేర్‌తో దొంగలను పట్టుకొనేందుకు సీసీఎస్, షీటీమ్‌లు సన్నద్ధమయ్యాయి. జాతరకు ఆర్టీసీ విశాలమైన ప్రాంగణాలు ఏర్పాటు చేసింది. 4 వేల బస్సులను ప్రయాణికులను తరలించేం దుకు సిద్ధంగా ఉంచింది. ఈ నెల 31 వరకు మొత్తంగా 20 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తోంది. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం వర్తింపజేశారు. జాతర భక్తులకు జంపన్నవాగు వద్ద సౌకర్యాలు ఆధునికీకరించారు. ఘాట్లు మరమ్మతులు చేశారు. బావుల్లో పూడిక తీసి.. మోటార్లతో వాగులోకి నీరు ఎత్తుపోసే ఏర్పాట్లు చేశారు. స్నానాల అనంతరం దుస్తులు మార్చుకోవటానికి మహిళలకు షెడ్లు సిద్ధంగా ఉంచారు. ప్రమాదాల నివారణకు 350 మంది ఈతగాళ్లను సిద్ధంగా ఉంచనున్నారు. జాతరలో వంటల సందర్భంలో ప్రమాదాల నివారణకు 268 మంది అగ్నిమాపక సిబ్బంది శకటాలతో సిద్ధంగా ఉన్నారు.

## పక్కాప్రణాళికతో పోలీస్ శాఖ సన్నద్ధం

### జాతర కోసం విధుల్లో 13వేల మంది పోలీసులు

మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఏసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమయ్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే పాత నేరస్తులను గుర్తించేందుకు అస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అపుమానస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. అలాగే టీజీ క్వెస్ట్ అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను జాతరలో వినియోగిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఎవరు తప్పిపోకుండా, సురక్షిత జాతర లక్ష్యంగా ఏఐ డ్రోన్లు జాతరలో గస్తీ నిర్వహించ నున్నాయి. అలాగే జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్‌ప్లే ప్యానల్స్ వినియోగిస్తున్నారు. కౌడ్ కౌంటింగ్ కెమెరాలు, ఫేస్ రికగ్ననైజేషన్ కెమెరాలను కూడా క్యూలైన్‌లు, అధికంగా భక్తులు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు.

## మేడరాం జాతరలో కీలకంగా వైద్య సేవలు

### 50పడకల అస్పత్రితో ఏర్పాటు

### ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు

మేడారం జాతరలో వైద్యశాఖ సేవలు కీలకంగా మారాయి.ఈసారి 50పడకల అస్పత్రితో పాటు ప్రత్యేకంగా 30 హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేశారు. 5,192మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని నియమించారు. జాతర సమయంలో 24గంటలు సేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 649మంది వైద్యాధికారులు, 154మంది ఆయుష్ వైద్యాధికారులు, 673మంది నర్సింగ్ అధికారులు, 1,905మంది ఆశ వర్కర్లు, 1,111మంది పారా మెడికల్ సిబ్బంది, 331మంది సూపర్‌వైజరిస్టాఫ్, 700మం ది ఇతర సిబ్బదిని నియమించారు. జాతర అనంతరం కూ డా వ్యాధులు ప్రబలకుండా 10మెడికల్ క్యాంపులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటితో పాటు ములు గు జిల్లా అస్పత్రి, ఏటూరునాగారం ఏరియా అస్పత్రిల్లో వైద్య సేవలు అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 108 వాహనాలను 15 అందుబాటులో ఉంచుతున్నారు. మరో 15 మొబై ల్ అంబులెన్స్‌లను కూడా జాతరకు తరలిస్తున్నారు.

# వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

### విధించిన రూట్లలోనే వెళ్లేలా చర్యలు
### రోడ్డు పక్కన వాహనాల నిలుపడం నిషేదం
### వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్

భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్దం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు. తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ నుంచి దామెర మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, నగరంలోకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. వాహనదారులు జాతీయ రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపవద్దని అన్నారు. పస్రా వరకు ఒకే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నవారికి మాత్రమే తాడ్వాయి నుంచి అనుమతి ఉంటుంది. మేడారంలో సూచించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు వస్తే జాతీయ రహదారిపై 35 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ ఎక్కడైనా నిలిచిపోతే వాహనాలను వెంటనే హోల్డింగ్ పాయింట్‌కు తరలించి క్లియర్ చేస్తాం. అధికారులు కూడా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తారు.



# మున్సిపల్ ఎన్నికల హడావిడి

### పనిలోపనిగా అక్రమార్కుల ఇసుకదోపిడీ
### అధికారులు పట్టించుకోవడంలేదంటున్న ప్రజలు

భీమ్‌గల్ మండలంలో ఇసుక దందాకు అడ్డు అదుపులేకుండా ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. విడుతల వారీగా అడ్డాలు మారుస్తూ ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు. వీరికి నాయకులు, అధికార యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై గ్రామంలో కొందరు డయల్ 100 నంబర్‌కు ఫిర్యాదు చేయగా, పోలీసులు వచ్చి పరిశీలించి వెళ్లిపోయారు. మున్సిపల్ ఎన్నికల హడావుడిలో పార్టీలు, నాయకులు ఉండగా అక్రమార్కులు రహస్యంగా ఇసుకను తరలించడం చేస్తున్నారు. ఒక రోజు గ్యాప్ ఇచ్చి తిరిగి రాత్రి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. అయినా అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఇటీవల గ్రామంలో ఉన్న కప్పల వాగు నుంచి ఇసుక తవ్వకాలకు అక్రమార్కులు స్థానిక గ్రామ కమిటీతో ఒప్పందం

కుదుర్చుకున్నారు. ఒప్పందం ప్రకారం మూడు రోజుల క్రితం అర్ధరాత్రి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్లతో వాగులోకి ప్రవేశించి ఇసుకను గ్రామ శివారులోని హైస్కూల్ పక్కన డంపు చేశారు. అక్కడి నుంచి లారీలు, టారస్ బండ్లలో పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. అర్ధరాత్రి వేళ అందినకాడికి దోచుకుపోతున్నారు. అధికారంలోకి వచ్చిందే ఆలస్యం మండలంలోని కప్పలవాగుపై నాయకులు దండయాత్ర చేస్తున్నారు. మండలంలో ఇసుక లభించే ప్రాంతాలు కనిపిస్తే చాలు తవ్వుకుంటున్నారు. మొన్నటి వరకు బడాభీమ్‌గల్, తర్వాత భీమ్‌గల్, అనంతరం సికింద్రాపూర్, తాజాగా బెజ్జోరా వాగులో ఇసుక తవ్వకాలు చేపట్టిన అక్రమార్కులు ఇప్పుడు మండలంలోని గోన్‌గొప్పుల్ వాగులోకి ప్రవేశించారు. దీంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నీటి నిల్వలు తగ్గుతాయని అంటున్నారు. తంలో రెండు మూడు రోజులు పెద్ద మొత్తంలో ఇసుకను డంపులు చేసి ఒకేసారి లారీలు, టారస్ బండ్లలో పట్టణ ప్రాంతాలకు తరలించేవారు. భారీ ఇసుక డంపులతో ప్రజల కండ్లలోకి వస్తున్నామని భావించిన ఇసుకాసురులు, ఈ సారి కొత్త ఎత్తుగడ వేశారు. ముందుగానే నిర్ణయించిన స్థలంలో టారస్ బండ్లు, లారీలు సిద్ధంగా ఉంచి, వచ్చిన ఇసుకను వచ్చినట్లు జేసీబీ సాయంతో భారీ వాహనాల్లో నింపుతున్నారు. దీంతో తెల్లవారే సరికి ఖాళీ మైదానం దర్శనమిస్తుంది. ఎవరైనా దాడులు, తనిఖీలు చేసినా అక్కడ ఏమీ కనిపించకుండా ముందు జాగ్రత్త పడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో నాయకుల మద్దతుతోనే ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. గ్రామాలకు ఆదాయం ఆశ చూపించి, వీడీసీల పేరుతో గ్రామస్తుల నోరు నొక్కేస్తున్నారు. ఇసుక దోపిడీని అరికట్టి, సహజ వనరులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతులకు అరకొర సాయం

### సకాలంలో చెల్లించని బోనస్
### ఆరు గ్యారెంటీలు... అసలు గ్యారెంటీలు పోయాయి
### కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు. అరకొరగా బోనస్ వర్తింపజేసి చేతులు దులుపుకున్న ఘటనలు కళ్ల ముందే సాక్షాత్కారమై నిలుస్తుండగా కాంగ్రెస్ పాలకుల్లో మాత్రం బాధ్యత కనిపించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రైతు డిక్లరేషన్‌లో పంటలకు బోనస్ కింద రూ.500 అందిస్తామని పేర్కొని సన్న వడ్లకు మాత్రమే పరిమితం చేసింది. ఇచ్చిన అబద్ధపు హామీని సైతం కాంగ్రెస్ పార్టీ సరైన రీతిలో అమలు చేయడం లేదని వేముల అన్నారు. గడిచిన నాలుగు సీజన్‌లలో బోనస్ చెల్లించిన పరిస్థితులు అరకొరగానే ఉన్నాయి. రైతులంతా ఆశగా బోనస్ కోసం ఎదురు చూస్తున్నారు. క్వింటా సన్న వడ్లకు రూ.500 చొప్పున బోనస్ వస్తే తమకు లాభం జరుగుతుందని సంబుర పడుతుంటే ప్రభుత్వం రైతుల ఆశలపై నీళ్లు చల్లుతోంది. అసంబద్ధమైన హామీలిచ్చి రైతులను ఆకర్షించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడేమో పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట మార్చడంపై రైతులంతా ఆగ్రహంగా ఉన్నారని అన్నారు. వరి సాగు చేసే రైతులతో పాటుగా పసుపు, పత్తి, మొక్కజొన్న, అపరాల సాగు చేసే అన్నదాతలంతా బోనస్ ఇవ్వాలన్నారు. సాగులో ఇబ్బందులు, ఇతర పంటల్లో వెలుగు చూసే శ్రమను దృష్టిలో పెట్టుకుని అన్ని పంటలకు క్వింటాకు రూ.500 చొప్పున సాయం అందిస్తే రైతుకు ఉపకారం జరుగుతుందన్నారు. నిజామాబాద్ జిల్లాలో పసుపు సాగు సుమారుగా 25వేల ఎకరాల నుంచి 30వేల ఎకరాల్లో కొనసాగుతుంది. ఏటా జనవరిలో పసుపు పంట చేతికి వస్తుంది. ఈ సమయంలో పసుపు పంటకు కనీస మద్ధతు ధర దక్కకపోవడంతో రైతన్నలకు నష్టాలు తప్పడం లేదు. పసుపు సాగు చేసే వారికి బోనస్ అందిస్తే రైతులకు ప్రోత్సాహకంగా ఉండటంతో పాటుగా పసుపు సాగు మరింత పెరిగే వీలుందని అన్నదాతలు చెబుతున్నారు.



# వరంగల్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం

### టూ వీలర్‌ను వేగంగా ఢీకొన్న టిప్పర్
### ప్రమాదంలో నిండు గర్భిణిగా ఉన్న డాక్టర్ మృతి

వరంగల్ నగరంలో విషాద ఘటన చోటుచేసుకుంది. రోడ్డు ప్రమాదంలో

నిండు గర్భిణిగా ఉన్న వైద్యురాలు మృతిచెందారు. మట్టెవాడ ఎస్సై శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా చించోలి మండలం బత్తంపల్లికి చెందిన ఎస్.మమతారాణి వైద్యురాలిగా పనిచేస్తున్నారు. నగరంలోని హంటర్‌రోడ్డులోని ఫాదర్ కొలంబో ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది నారాయణపేట జిల్లాకు చెందిన డాక్టర్ రాఘవేంద్రతో ఆమెకు వివాహం జరిగింది. సోమవారం రాత్రి విధులు ముగించుకొని భర్తతో కలిసి హంటర్ రోడ్డు మీదుగా బైక్‌పై ఇంటికి బయల్దేరారు. మార్గమధ్యలో ఏడు మోరీల కూడలి వద్దకు రాగానే వెనక నుంచి వచ్చిన టిప్పర్ వారి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో భార్యాభర్తలు కింద పడిపోయారు. 9 నెలల గర్భిణిగా ఉన్న మమతా రాణి తీవ్రంగా గాయపడటంతో స్థానికుల సహాయంతో భర్త నగరంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. టిప్పర్ డ్రైవర్ అన్సారీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతడిని ఝార్ఖండ్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మేడారం కోసం మీడియా ఉత్సాహం

### దేశవిదేశాల నుంచి ఫోటోగ్రాఫర్లు, విలేకర్లు రాక

మేడారం జాతరలో మీడియా మేనేజ్‌మెంట్ అనేది అత్యంత ప్రధానమైనది, కీలకమైనది, సంక్లిష్టమైనది. అయితే సాంకేతికత పెరిగిన కారణంగా మీడియా కవరేజ్ చాలా సులువుగా మారింది. ఒక్క సెల్‌ఫోన్‌తో ప్రపంచ వ్యాప్తంగా సమాచారన్ని చేరవేసే అవకాశం రావడంతో జాతరలో ప్రత్యేకతలను విలేకరులు ఎప్పటికప్పుడు తమ కార్యాలయాలకు చేరవేస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పోటీపడి జాతరను కవర్ చేయడం చూస్తున్నాం. ఈ జాతర జరిగే నాలుగు ర ఓజులే కాకుండా నెల ముందునుంచి తరవాత ఓ పక్షం రోజుల వరకు నిరంతరం ప్రతి సూక్ష్మ అంశాన్ని ప్రజలకు తెలియజేస్తుంటారు. ఈ జాతర కవరేజీకి డీపీఆర్వో కార్యాలయం నుంచే దాదాపు వెయ్యి మీడియా పాస్‌లు జారీచేయడం, దానికితోడు మరో రెండు వందలకు పైగా దేశ, విదేశీ జర్నలిస్టులు కవరేజీ చేసేందుకు చేస్తారు. జాతరపై అధ్యయనం చేసేందుకు, జాతర అంశాలను తమ కెమెరాల్లో బంధించేందుకు ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు కూడా వస్తారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సంప్రదాయాలను తమ కథనాలతో పాటు, ఫోటోల ద్వారా అందించేందుకు ఉత్సాహం చూపుతారు.

## మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

### భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు

మేడారం మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. 10,441 మంది సిబ్బందిని నియమించి సేవలను విస్తృత పరిచేందుకు ఏర్పాట్లు చేసింది. వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం, వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది. అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. గత జాతరలో 3491 బస్సుల ద్వారా 16.82 లక్షల మంది ప్రయాణికులను చేరవేయగా, ప్రస్తుతం 20లక్షల మంది భక్తులను తరలించనున్నారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు హైదరాబాద్ రీజియన్ నుంచి బస్సులను కేటాయించారు. మేడారంలో 50 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవుతో 50క్యూలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి 20వేల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

## జాతరలో మంచినీటి వసతి

### 5,500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు

మేడారంలో భక్తుల కోసం గ్రామీణ నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ ద్వారా రూ.13.70కోట్ల వ్యయంతో 57రకాల పనులను చేపట్టారు. జాతరలో 5,500 తాత్కాలిక నల్లాలు ఏర్పాటు చేశారు. వీటిలో 517 బ్యాటరీ ఆఫ్ టాప్స్, 47సిస్టెర్న్లు, 312 సిస్టర్స్ టాప్స్, 10 చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. 2024లో 5,222 నల్లాలు ఏర్పాటు చేయగా, ఈసారి 5,500నల్లాలను ఏర్పాటు చేశారు. మేడారం ప్రధాన రహదారి, ఆలయం పరిసరా ప్రాంతాలు, పార్కింగ్ ప్రాంతాలు, వివిధ గ్రామాల నుంచి వచ్చే రహదారులు, చెరువులు, జంపన్నవాగు సమీపంలో మరుగుదొడ్లతో పాటు తాగునీటి సౌకర్యాలు కల్పించారు. జాతరలో మొత్తం 5,700టాయిలెట్లు నిర్మించారు. 285 బ్లాకులుగా ఏర్పాటు చేశారు. వీటిని నిరంతరం శుభ్రం చేసేందుకు 255మంది సిబ్బందిని నియమించారు. అలాగే జాతరలో పారిశుద్ధం కార్యక్రమాల కోసం 5వేల మంది శానిటేషన్ సిబ్బందిని నియమించారు. రోజుకు మూడు షిఫ్టులుగా విభజించి 25సెక్టార్‌లలో పని చేయనున్నారు.

## అందుబాటులో వాట్సాప్ సేవలు

### హెలికాప్టర్ ద్వారా జాయ్ రైడ్

జాతర సమాచారం కోసం తొలిసారి ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 76589 12300 నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపితే రూట్ మ్యాప్, ట్రాఫిక్ తదితర పూర్తి వివరాలు అందుతాయి. జాతరలో మొబైల్ నెట్ వర్క్‌కి అంతరాయం కలగకుండా 27శాశ్వత టవర్లు, 33తాత్కాలిక పద్దతిలో టవర్లు, 450వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా 196ట్రాన్స్‌ఫార్మర్లు, 911విద్యుత్ స్థంబాలు, 65.75కి.మీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయగా, 350మంది విద్యుత్ సిబ్బందిని, 28డీజిల్ జనరేటర్లను అందుబాటులో ఉంచారు. జంపన్నవాగు వద్ద భక్తులకు స్నాన ఘట్టాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు 119తాత్కాలిక గదులు, స్నానాలకు, తాగు నీటి కోసం బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (బీవోటీ)లను ఏర్పాటు చేశారు. జంపన్నవాగులోకి లక్నవరం నుంచి నీటిని వదలటంతో పాటు మూడు ఫీట్లకు మించి ప్రవాహం లేకుండా ఇసుక చదును చేశారు. 210మంది గజ ఈతగాళ్లు, 12సింగరేణి రెస్క్యూ బృందాలు, 10 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. 15ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268÷ర్గ ÷టైర్లను అందుబాటులో ఉంచారు. జాతరలో మొత్తం 1,418ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మేడారం భక్తుల కోసం టూరిజం శాఖ హనుమకొండ నుంచి మేడారం వరకు హెలికాప్టర్ సేవలను ప్రవేశ పెట్టింది. అలాగే జాతరలో జాయ్ రైడ్ కోసం కూడా ఏర్పాట్లు చేసింది.

## మేడారంలో ముందస్తు మొక్కులు

### పక్షం రోజులుగా లక్షల్లో భక్తులు రాక

మేడారం వనదేవతలు సమ్మక్క- సారలమ్మలను దర్శించుకోవడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి మహా జాతరకు ముందుగా మొక్కులు చెల్లించుకున్నారు. ఎత్తుబంగారం(బెల్లం), పూలు, పండ్లు, చీరె, సారె, కొబ్బరికాయలు, పసుపు, కుంకుమలు సమర్పించారు. యాట మొక్కులు చెల్లించుకున్నారు. మేడారం చేరుకున్న భక్తులు ముందుగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి, కల్యాణ కట్టల్లో తలనీలాలు సమర్పించారు. ఇప్పటికే లక్షల్లో వచ్చి దర్శించుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. శివసత్తుల పూనకాలు, డోలు వాయిద్యాలతో వనదేవతల గ్దదెలకు చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో మేడారం పరిసరాలన్నీ కిటకిటలాడాయి. గత పక్షం రోజులుగా లక్షల మందికి పైగా భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారని దేవస్థానం అధికారులు, పోలీసులు అంచనాలు వేశారు. మేడారం వనదేవతలను దర్శించుకోవడానికి ముందస్తుగా తరలివస్తున్న భక్తులకు దేవాదాయ శాఖ అధికారులు 24గంటలపాటు సమ్మక్క- సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు దేవతల గ్దదెలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకునేలా ఏర్పాట్లు చేశారు. పగలు భక్తుల రద్దీ అధికంగా ఉంటున్న నేపథ్యంలో గ్దదెల గేట్లకు తాళాలు వేస్తున్నారు. రాత్రిళ్లు మాత్రం భక్తుల తాకిడి తక్కువగా ఉంటుండడంతో గేట్లు తీసి నేరుగా తల్లుల గ్దదెలను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు.

## ఈయేడు 600 హుండీల ఏర్పాటు

మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు వేసే కానుకల కోసం ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గ్దదెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గద్దెలను ఆధునీకరించారు. గ్దదెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం దేది. ఈసారి డిజిటల్ పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగుదు రూపంలో ఫోన్ ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది.

నంది పత్రిక
బుధవారం 28 - 01 -2026

# దోచుకుంటున్న కార్పొరేట్ స్కూళ్లు

### తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా
### నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం
### 8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి

కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు.

నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు.



నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# శునకాలపై ప్రేమ.. మరి మనుషులపై?

జీవకారుణ్యం భారతీయ సంస్కృతికి కొత్త విషయం కాదు. ఓ దేవతకు మేకను బలి ఇవ్వబోతున్న కొందరిని చూసి.. దానిని వదిలేయాలని, అంతగా అయితే తనను బలి తీసుకోవచ్చని గౌతమ బుద్ధుడు దాదాపు 2,600 ఏళ్ల కిందటే చెప్పిన చరిత్ర మనది. తనను వేటాడుతున్న డేగ నుంచి కాపాడమని ఓ పావురం శిబి చక్రవర్తిని ఆశ్రయిస్తే.. ఆ పావురానికి సమానమైన బరువున్న మాంసాన్ని తన తొడ నుంచి కోసి డేగకు ఇచ్చిన శిబి చక్రవర్తి కథ మన పురాణాల్లో ఉంది. అరణ్యాలను రక్షించుకోవటానికి 1970ల నాటి చిప్కో ఉద్యమకారులు చెట్లను ఆలింగనం చేసుకొని.. వాటిని కూల్చే ముందు తమను నరికివేయాలని సవాల్ విసిరారు. కానీ, నేడు జంతు ప్రేమికులు, ముఖ్యంగా కొందరు కుక్కల ప్రేమికుల ధోరణి చూస్తుంటే.. తమ ప్రాణాలు అడ్డుపెట్టటం అటుంచి.. సాటి మనుష్యుల ప్రాణాలు పోయినా ఫర్వాలేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. వారి వాదనలు, మాటలు వింటుంటే అలాంటి అభిప్రాయమే కలుగుతోంది. వీధి కుక్కల దాడుల్లో అత్యంత దారుణంగా చిన్న పిల్లలు గాయపడుతున్నారు, ప్రాణాలు కోల్పోతున్నారు. పెద్దలూ కుక్కల దాడికి గురవుతున్నారు. వీధుల్లో రాత్రి పూట సంగతి దేవుడెరుగు.. పగటి పూట నడిచి వెళ్లాలన్నా కుక్కల మందలను చూసి జంకే పరిస్థితి నెలకొంది. నైట్‌షిఫ్టు ఉండే మీడియా, ఐటీ, డెలివరీ వంటి ఉద్యోగులైతే.. ఏ అర్ధరాత్రో ఇంటికి వెళ్తున్నప్పుడు కుక్కల భయానికి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోంది. గత ఐదేళ్లలో ఒక్క తెలంగాణలోనే కుక్క కాటు బాధితులు 14,88,781 అని రాష్ట్ర ఆరోగ్యశాఖ తెలిపింది. తెలంగాణలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పలు గ్రామాల్లోని ప్రజలు.. కుక్కల బెడదను తప్పించాలని అభ్యర్థులను కోరారు. ఏపీలోనూ పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. వీధి కుక్కల సమస్య ఓ సామాజిక సమస్యగా మారింది. దీనికి బలవుతున్న వారిలో అత్యధికులు నిరుపేదలు, దిగువ మధ్యతరగతివారు. ఇంటి చుట్టూ ప్రహరీ కట్టుకోలేని గుడిసె వాసి తన పిల్లల్ని కుక్కల బారి నుంచి ఎలా కాపాడుకోగలడు? ఈ సమస్యపై ఇన్నాళ్లకు సుప్రీంకోర్టు దృష్టి పెట్టి.. బడులు, ఆస్పత్రులు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు వంటి పబ్లిక్ ప్లేసుల్లో వీధి కుక్కలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆదేశిస్తే.. దానికి వ్యతిరేకంగా బోలెడు పిటిషన్లు దాఖలయ్యాయి. ఇటీవల విచారణ సందర్భంగా.. సుప్రీంకోర్టు జడ్జిల్లో ఒకరు.. వీధి కుక్కల గురించి వాదించే లాయర్లు కోర్టు హాల్లో ఇంతమంది ఉన్నారుగానీ.. మనుష్యుల ప్రాణాల గురించి వాదించేవారు మాత్రం కనిపించటం లేదని ఆశ్చర్యపోయారు. విచిత్రమేమిటంటే, కుక్కల దాడుల్లో ప్రాణాలు కోల్పోతున్న వాళ్లు, గాయపడుతున్నవాళ్లు ప్రభుత్వాలకు పన్ను కడుతున్న ప్రజల్లో ఓ భాగం. అంటే ప్రభుత్వాల్ని, ప్రభుత్వ పథకాల్ని వారు పోషిస్తున్నారు. ఓటు వేసి ప్రభుత్వాలను ఎన్నుకుంటున్నారు. కానీ, వారి ప్రాణాలకు కుక్కల దాడుల నుంచి ఎటువంటి హామీ లేదు. ఏ పన్నూ కట్టని వీధి కుక్కల ప్రాణాలకు మాత్రం జంతు సంరక్షణ చట్టాలున్నాయి. కుక్కను కొడితే కేసు, ప్రాణం తీస్తే కేసు, జైలుశిక్ష. కుక్కలపై దాడి చేసిన వ్యక్తిని చట్టాల ప్రకారం శిక్షిస్తున్నారు. మరి, వీధి కుక్క దాడి చేసి ఓ చిన్న పిల్లాడిని చంపినప్పుడో, అనేక మందిని కరిచినప్పుడో ఎవరినీ శిక్షించటం లేదేం? కుక్కల నుంచి మనుష్యులను రక్షించే చట్టాలు ఉండొద్దా? కుక్క దాడి చేసినప్పుడు శిక్ష ఎవరికి విధించాలి? ఆ కుక్కకా? కుక్కల ప్రేమికులకా? వీధి కుక్కల దాడిలో గాయపడినవారికి ప్రభుత్వాలు, జంతుప్రేమికులు పరిహారం ఇవ్వాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'వీధి కుక్కల మీద అంత ప్రేమ ఉంటే ఇళ్లలోకి తీసుకెళ్లి పెంచుకోండి' అని సూచించింది. కుక్కల ప్రేమికులు ఈ బాధ్యత ఎందుకు తీసుకోరు? కుక్కలపై వారి ప్రేమ కోసం అమాయక చిన్నారులు, జనం తమ ప్రాణాలతో మూల్యం చెల్లించాలా? వీధి కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించి, ఎక్కడి నుంచైతే వాటిని తీసుకెళ్లారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని కుక్కల ప్రేమికులు చెబుతుంటారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానం కూడా ఇదే. దీంట్లో ఉన్న సమస్య ఏమిటో చూద్దాం. స్వాతంత్ర్యానంతరం మన దేశంలో జనాభా నియంత్రణ కోసం సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించుకోవాలని ప్రభుత్వాలు పెద్దఎత్తున ప్రచారం చేశాయి. ఆ ప్రచారం ప్రజలను చేరి, ఫలితాలు రావటానికి దశాబ్దాలు పట్టింది. అది కూడా దక్షిణాది రాష్ట్రాల్లోలాగా ఉత్తరాదిన సమర్థవంతంగా అమలు కాలేదు. మనుష్యుల్లోనే ఈ పరిస్థితి ఉంటే కుక్కల్లో సంతాన నిరోధక ఆపరేషన్లు పూర్తిగా అమలయ్యేది ఎప్పుడు? ఒకవేళ అమలైనా.. ఒక్కో కుక్క జీవితకాలం సగటున పదేళ్లు అనుకుంటే.. ఈ పదేళ్లపాటు అది అప్పుడప్పుడు కరిచినా, చిన్నారుల్ని చంపినా భరించాల్సిందేనా? కుక్కల ప్రేమికుల వాదన ప్రకారం.. వాటికీ జీవించే హక్కు



ఉంది. నిజమే! మరి, మనుష్యులకూ ఉంది కదా. కుక్కల ప్రేమికుల మరో వాదన.. 'డెంగ్యూ వంటి దోమకాటు వ్యాధుల్లో, రోడ్డు ప్రమాదాల్లో ఎంతోమంది జనం మరణిస్తున్నారు.. వాటి మీద మాట్లాడకుండా వీధి కుక్కల మీదే ఎందుకు ఫోకస్ చేస్తున్నారు?' అన్నది. దీనికి సమాధానం ప్రతి ఆదివారం మన దేశంలో కొన్ని కోట్ల కోళ్లు, మేకలు ప్రాణాలు కోల్పోయి.. మనుష్యుల ఆహారంగా మారిపోతాయి కదా.. మరి, మాంసాహారాన్ని నిషేధించాలని జంతు ప్రేమికులు ఉద్యమించగలరా? కుక్కల ప్రాణాలకే ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు?! ఊహా ప్రపంచంలో (ఉటోపియాలో) ఉంటే వాస్తవ ప్రపంచంలో జీవించగలమా? మన దేశంలో, మన రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితులేమిటన్నదాన్ని బట్టి కదా ఏదైనా సమస్యకు పరిష్కారాలు ఆలోచించాల్సింది. తీవ్రమైన సామాజిక సమస్యగా మారిన వీధి కుక్కలకు ప్రాక్టికల్ పరిష్కారాలేమిటి? సంతాన నిరోధక ఆపరేషన్లా? బహిరంగస్థలాల నుంచి తొలగించి షెల్టర్లలో పెట్టటమా? లేక, వెనకటి రోజుల్లోలాగా ఏడాదికోసారో రెండుసార్లో మునిసిపల్ సిబ్బంది వీధి కుక్కలను సామూహికంగా నిర్మూలించటమా?.. దీనిపై విస్తృతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది. జనం ప్రాణాల్ని వీధి కుక్కల బారి నుంచి రక్షించే బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలి.

## నాగులుప్పలపాడు ఎస్సీ కాలనీలను మోడ్రన్‌కాలనీలుగా తీర్చిదిద్దాలి

### ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

తమ కాలనీలలో రోడ్లు, సైడుకాలువలు నిర్మించాలని ఎస్సీ కాలనీవాసులు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌ను అభ్యర్థించారు.. ఆయన స్పందించి రెండు ఎస్సీ కాలనీలలో సిమెంట్‌రోడ్లు, సైడుకాలువల నిర్మాణానికి కోటి రూపాయల నిధులు మంజూరు చేయించారు.. పనులు చేపట్టనున్న కాలనీలోని వీధులను మంగళవారం ఎమ్మెల్యే పరిశీలించారు. నాగులుప్పలపాడు గ్రామంలోని రెండు ఎస్సీ కాలనీలలో సరైన రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకం కింద కోటి రూపాయల నొధులను మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. నాగులుప్పలపాడులోని రెండు ఎస్సీకాలనీలలో నూరుశాతం రోడ్లు, సైడుకాల్వలు నిర్మించాలని, కాలనీలలో నెలకొన్న విద్యుత్‌సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులకు చెప్పారు. కాలనీలను మోడ్రన్ పల్లెలుగా తీర్చిదిద్దాలని సూచించారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ కృష్ణమోహన్, విద్యుత్‌శాఖ డీఈ హరిబాబు, ఎంపీడీవో తేళ్ల రవికుమార్, తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు తేళ్ల మనోజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాకర్ల లక్ష్మీవరప్రసాద్, పోతినేని శ్రీనివాసరావు, మెట్టు సుబ్బయ్యనాయుడు, గూడూరి ఝాన్సీ, ఉప్పుటూరి హరినాథ్, పీకా భైరాగి, కొంజేటి ధనుష్, పల్లపోతు సాయిచరణ్ పాల్గొన్నారు.

## శ్రీశైలం టోల్ గేటు వద్ద తనిఖీలు
### భారీగా పట్టుబడిన నగదు

శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును అధికారులు గుర్తించారు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

## ఎఐ సాయంతో తను పోలిన నకిలీ మూవీ
### ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిష్



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఏఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

## అమరావతి రైతులకు మలివిడత ప్లాట్లు
### 29న లాటరీ ద్వారా కేటాయించనున్న సిఆర్‌డిఎ

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ నెల 29న మలివిడత ప్లాట్ల కేటాయింపు జరుగనుంది. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానం ద్వారా ఎ÷-లాట్లు కేటాయించనున్నారు. నిబంధనల ప్రకారం.. పూర్తి పారదర్శకంగా ఈ-లాటరీ పద్ధతిలో ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. అయితే ముందుగా ఈ నెల 28న లాటరీ నిర్వహించాలని ప్రణాళిక ఉండగా.. దానిని 29వ తేదీకి వాయిదా వేశారు సీఆర్డీఏ అధికారులు. సీడ్ యాక్సెస్ రోడ్డు అమరావతి నగరానికి ముఖ్యమైన కనెక్టివిటీ ప్రాజెక్ట్. ఈ రోడ్డు నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వాలని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇటీవల జనవరి 23న రైతులకు లాటరీ ద్వారా భూములు కేటాయించిన విషయం తెలిసిందే. గతంలో భూ సమీకరణ ఉన్న ప్రాంతాల్లో భూములు వచ్చిన రైతుల్లో కొందరు తమకు వేరే చోట భూమిలివ్వాలని కోరారు. దీంతో ఈ-లాటరీ పక్రియను అనుసరించడంతో పలువురు రైతులు అభ్యంతరాలు తెలిపారు. అయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్న సీఆర్డీఏ అధికారులు.. ఈనెల 29న మరోసారి పూర్తిస్థాయిలో ఈ-లాటరీ ద్వారా తుది విడతలో ప్లాట్లను కేటాయిస్తామని పేర్కొన్నారు.

## బొబ్బిలికి సమీపంలో ఏనుగుల మంద
### ఆందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దిబ్బగుడ్డివలస, రాజుపేట, సీతయ్యపేట గ్రామాల పరిధిలో సంచరిస్తున్నాయి. పిల్ల ఏనుగులతో కలిపి 8 ఏనుగులు పొరుగున ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, మక్కువ మండలాల సరిహద్దు నుంచి బొబ్బిలి పట్టణ సమీపానికి వచ్చేశాయి. మూడు రోజులుగా మొక్కజొన్న పంటను, రైతులు కళ్లాల్లో నిల్వచేసిన ధాన్యం బస్తాలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులకు ఆహారం దొరకకపోవడం, విశాఖ-రాయపూర్ వెళ్లే రైళ్ల రాకపోకల శబ్దాలతో ఏనుగులు ఇక్కడి నుంచి కదలడం లేదని అటవీ అధికారులు తెలిపారు.

## జిందాల్ పవర్ ప్లాంట్‌తో వాతావరణ కాలుష్యం
### అనుమతి లేకుండానే నిర్మాణ పనులు
### ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా

పెద్దాపురం మండలం ఆనూరు పంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా, ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా నిర్మించ తలపెట్టిన జిందాల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆర్డిఓ కార్యాలయం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఏపీ ఆర్ సిఎస్, ఏఐఎఫ్టియు, పిడిఎస్యు , పి ఓ డబ్ల్యు లా ల ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా సందర్భంగా ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ... జిందాల్ పవర్ ప్లాట్ కు సంబంధించిన యాజమాన్యం తన ఆర్థిక రాజకీయ అండదండలతో ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా, పంచాయతీ తీర్మానం చేయకుండా దౌర్జన్యంగా పవర్ ప్లాంట్ నిర్మించడం అన్యాయమన్నారు. ఈ ఫ్యాక్టరీ వల్ల వాతావరణ కలుషితమై ప్రజలు తీవ్ర అనారోగ్యాలతో ఆసుపత్రుల పాలవుతారన్నారు. వెంటనే ప్రభుత్వం ఈ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐ ఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా కార్యదర్శి కుంచే అంజిబాబు, పిడిఎస్యు రాష్ట్ర కార్యదర్శి కే సతీష్, పిఓడబ్ల్యు నాయకులు శిరీష, రైతు కూలీ సంఘం నాయకులు కే రామలింగేశ్వర రావు, వీరబాబు, నాగరాజు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి భరత్ కబ్జాలో 54 ఎకరాలు
### స్వాధీనం చేసుకోవాలంటూ సిపిం ధర్నా

ప్రభుత్వ భూమి 54 ఎకరాలను కబ్జా చేసిన విశాఖపట్నం ఎంపి భరత్ పై చర్యలు తీసుకోవాలంటూ గీతం మెడికల్ కాలేజీ ఎదుట మంగళవారం సిపిఎం నిరసన చేపట్టింది. అతడిని వెంటనే అరెస్ట చేయాలని డిమాండ్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com